

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైలీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18 | సంచిక : 156 | Vol : 18 | Issue : 156

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, ఆదివారం 16 ఆగస్టు 2026
Warangal, Sunday 16 August 2026

పేజీలు : 08 | వెల రూ : 4-00

Pages : 08 | Price : 4-00

www.epaper.peoplesdailynews.com
www.peoplesdailynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



WANTED

పీపుల్స్ డైలీ

దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

- హనుమకొండ
- కరీంనగర్
- భూపాలపల్లి
- పెద్దపల్లి/రామగుండం
- జనగామ
- మహబూబాబాద్
- హైదరాబాద్
- నిజామాబాద్

Cell : 9493019044
9618509859


# స్వావలంబన దిశగా భారత్ అడుగులు

- స్వదేశీ శక్తికి అమిత ప్రాధాన్యం
- యువశక్తితోనే వికసిత్ భారత్ సాధ్యం
- 12 ఏండ్లలో గణనీయమైన మార్పును సాధించాం
- ప్రపంచంలో భారత్‌కు పెరుగుతున్న గౌరవం
- సంక్షోభంలోనూ దేశం ముందడుగు....
- పంద్రాగస్టు వేడుకల్లో మోడీ
- ఢిల్లీలోని ఎర్రకోటపై జెండా ఎగురవేసిన పీఎం

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : దేశం స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకుండా సొంత సామర్థ్యాలను పెంచుకోవడం, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడం ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

గత 12 ఏళ్లలో దేశం అనేక రంగాల్లో గణనీయమైన మార్పును సాధించిందని ప్రధాని చెప్పారు. గత 5-7 దశాబ్దాల్లో సాధించలేకపోయిన లక్ష్యాలను రానున్న 5-7 ఏళ్లలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆలోచనా విధానంలోనూ, లక్ష్యాల సాధనలోనూ సంస్కరణలు చేపట్టాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. (మిగతా 2లో...)









# సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

దేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలుపడమే మా లక్ష్యం...

2లో

- ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నాం...
- రాష్ట్ర తలసరి ఆదాయం దేశం కంటే 92 శాతం అధికం
- ఆడబిడ్డలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాం
- నీటి హక్కుల విషయంలో రాజీపడబోము..
- రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే మా టార్గెట్
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి..
- గోల్కొండ కోటలో ఘనంగా జెండావందనం...



# రైల్వే శాఖ కీలక నిర్ణయం

## దేశవ్యాప్తంగా మరో 7 కొత్త అమృత్ భారత్ రైళ్లు..

తెలుగు రాష్ట్రాల మీదుగా 2 సర్వీసులు..

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా రైలు ప్రయాణికులకు మరింత మెరుగైన కనెక్టివిటీ అందించేందుకు భారతీయ రైల్వే మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా 7 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు ఆమోదం లభించింది. ఉత్తర, మధ్య, పశ్చిమ, దక్షిణ భారత ప్రాంతాలను కలుపుతూ ఈ కొత్త అమృత్ భారత్ రైళ్లు నడవనున్నాయి. తక్కువ ఛార్జీలతో ఎక్కువ ప్రయాణం చేయాలనుకునే ప్రయాణికులకు ఈ సర్వీసులు ఉపయోగపడనున్నాయి. కొత్తగా ఆమోదం పొందిన అమృత్ భారత్ రైళ్లలో చర్లపల్లి-గోరఖ్‌పూర్, గోరఖ్‌పూర్-బాంద్రా, గోరఖ్‌పూర్-ఢిల్లీ, సుబేదార్‌గంజ్-లోకమాన్య తిలక్ టెర్మినస్, ప్రయాగ్‌రాజ్-ఉద్నా, ప్రయాగ్‌రాజ్-లోకమాన్య తిలక్ టెర్మినస్, ధన్‌బాద్-కోయంబత్తూర్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ముఖ్యంగా 2 రైలు సర్వీసులు ప్రయోజనం కలిగించనున్నాయి. చర్లపల్లి-గోరఖ్‌పూర్ అమృత్ భారత్ తెలంగాణలో కాజీపేట, పెద్దపల్లి, మంచిర్యాల, బల్హార్షా మీదుగా ఉత్తరప్రదేశ్ వైపు వెళ్తుంది. ఈ మార్గం హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి ఉత్తర భారత (మిగతా 2లో...)



# మైనర్‌పై పూజారి అత్యాచారయత్నం...

- ఏకంగా ఆలయ గర్భగుడిలోనే పాడుపని..
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న స్థానికులు
- ముసలోడే కానీ... మహాముదురు..



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ఆలయ గర్భగుడిలో అమానుషమైన ఘటన జరిగింది. గర్భగుడిలోకి మైనర్ బాలికను తీసుకెళ్లి ఆమెపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు ఓ పూజారి. ఈ షాకింగ్ ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రామచంద్రపురం మార్కెట్ సమీపంలో ఓ చిన్న అమ్మవారి గుడిలో జరిగింది. ఈ ఘటన సమయంలో నిందితుడైన వృద్ధ పూజారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు స్థానికులు. వెంటనే మైనర్ బాలికను రక్షించి.. నిందితుడ్ని రామచంద్రాపురం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.

స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. రామచంద్రాపురంలో ఓ ఆలయంలోని గర్భగుడిలో (మిగతా 2లో...)

# పట్టిచ్చిన పట్టుచీర

- 3 ఏళ్ల నాటి చోరీ కేసులో బిగ్ ట్విస్ట్..
- దొంగిలించిన పట్టుచీరతో ఫంక్షన్‌కు వచ్చి దొరికిపోయిన మహిళ!
- అప్పుడు దొంగిలించిన బంగారం స్వాధీనం
- నిందితుల అరెస్టు... రిమాండ్...

వివరాలు : 2వ పేజీలో...



# నదిలో పడిన కారు

- ఐదుగురు దుర్మరణం
- జమ్మూకశ్మీర్‌లో ఘటన




2లో

# మంత్రిని కలెక్టర్‌గా మార్చేశారు!

- ఫ్లెక్సీలో ఫొటో ఒకరిది.. పేరు మరొకరిది
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటో కింద కలెక్టర్ పేరు
- అధికారుల తీరుపై విమర్శలు
- ఫ్లెక్సీ చూసి నవ్వుకున్న జనం

**పీపుల్స్‌డైరీ, భూపాలపల్లి :** అధికారుల అలసత్వమో.. నిర్లక్ష్యమో తెలియదు కానీ ఏకంగా రాష్ట్ర కేబినెట్ మంత్రినే జిల్లా కలెక్టర్‌గా మార్చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి పౌరసరఫరాల శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఫ్లెక్సీలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోకు కింద 'జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఐఏఎస్' అని ముద్రించారు. ఫొటో ఒకరిది.. పేరు మరొకరిది కావడంతో కార్యక్రమానికి వచ్చిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అవాక్కయ్యారు. కార్యక్రమానికి వచ్చిన పలువురు ఫ్లెక్సీని చూసి నవ్వుకోవడం కనిపించింది. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో.. బాధ్యులపై ఏమైనా చర్యలు ఉంటాయా అన్నది చర్చనీయాంశంగా మారింది.



# స్వావలంబన దిశగా భారత్ అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం, సామర్థ్యమే దేశానికి అతిపెద్ద బలమని అన్నారు.



**'ఆత్మనిర్భర్ భారత్' కీలకం**

భారత్ ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడాలని మోదీ స్పష్టం చేశారు. 'మేక్ ఇన్ ఇండియా', 'స్వదేశీ', 'లోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాలకు ప్రజలు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దేశ అవసరాలను దేశీయంగానే తీర్చుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

దేశ ఇంధన భద్రతకు అణుశక్తి కీలకమని ప్రధాని పేర్కొన్నారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ దశాబ్దంలో ఐదు కొత్త అణు రియాక్టర్లను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందని మోదీ అన్నారు. దేశ అభివృద్ధికి యువతే అతిపెద్ద లబ్ధిదారులుగా నిలుస్తారని పేర్కొన్నారు. స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, సాంకేతిక రంగాల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

భారత్ ప్రపంచంలో విస్తృతంగా ఆమోదం పొందిన, గౌరవనీయమైన దేశంగా ఎదుగుతోందని ప్రధాని అన్నారు. స్థిరమైన రాజకీయ వ్యవస్థ, బలమైన ప్రభుత్వం, చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ, రాజ్యాంగం దేశ బలానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు.

**సంక్షోభాల్లోనూ దేశం ముందడుగు**

కరోనా మహమ్మారి, యుద్ధాలు, అంతర్జాతీయ అనిశ్చితి వంటి అనేక సవాళ్లు ఎదురైనా భారత్ తన అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగించిందని మోదీ అన్నారు. ఒకప్పుడు 'ఫ్రాజైల్ ఫైవ్' దేశాల్లో ఒకటిగా ఉన్న భారత్ ఇప్పుడు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని పేర్కొన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం, ప్రతి మనసులో దేశభక్తి ఉండాలని ప్రధాని ఆకాంక్షించారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధులకు నివాళు లర్పిస్తూ.. వారి కలలను సాకారం చేసే దిశగా ప్రతి భారతీయుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. కాగా, ఎర్రకోట వేడుకల్లో తొలిసారిగా పూర్తి 'వందే మాతరం' గీతం ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశంలోని వివిధ వర్గాలకు చెందిన దాదాపు 5,000 మంది ప్రత్యేక అతిథులు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

# సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం

- దేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలుపడమే మా లక్ష్యం...
- స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి..
- గోల్కొండ కోటలో ఘనంగా జెండావందనం...



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణలో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలుఘనంగా జరిగాయి. జిల్లాల్లో ఇన్‌చార్జి మంత్రులు పతాకావిష్కరణ చేసి స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తొలిసారిగా వందేమాతరం గీతాలాపన చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన సీఎం.. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

గోల్కొండ కోట వేదికగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి తన ప్రభుత్వ 32 నెలల పాలనలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన పురోగతిని వివరించారు. ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 92 శాతం అధికంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిని మరింత వేగవంతం చేసి తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని రైతులకు పండుగగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతు భరోసా కింద ఇప్పటివరకు రూ.36 వేల కోట్లు రైతులకు అందించినట్లు తెలిపారు. మొత్తంగా రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ సరికొత్త రికార్డులను అధిగమిస్తోందని పేర్కొన్నారు.

రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం తెలిపారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగంతోపాటు నివాస గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. విద్యుత్, సాగునీరు, రైతు పెట్టుబడి సాయం వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా ఉన్నాయని వివరించారు.

మహిళలు, ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను కూడా సీఎం ప్రస్తావించారు. కల్యాణలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందించినట్లు తెలిపారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలను భవిష్యత్తులో వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉపాధి, స్వయం ఉపాధి, వ్యాపార అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి వర్గాన్ని భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేసింది. స్వాతంత్య్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా సమాన అవకాశాలు, అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ అందేలా పాలన సాగించడమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.

# నదిలో పడిన కారు

- ఐదుగురు దుర్మరణం
- జమ్మూకశ్మీర్‌లో ఘటన

**పీపుల్స్‌డైరీ–క్రైం బ్యూరో :** జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దచ్చన్ ప్రాంతంలో శనివారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో ఓ బొలెరో వాహనం అదుపుతప్పి లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఉధృతంగా ప్రవహిస్తున్న చెనాబ్ నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. నదిలో చిక్కుకున్న మరికొందరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అధికారుల తెలిపిన వివరాల ప్రకారం.. డాంగ్‌దారు ప్రాంతంలోని యాన్వాన్ నుంచి సౌందర్ వైపు మహీంద్రా బొలెరో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఉదయం సుమారు 10:45 గంటల సమయంలో డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో అది రహదారి నుంచి పక్కకు దూసుకెళ్లింది. అనంతరం లోతైన లోయలోకి పలుమార్లు బోల్తా పడుతూ చెనాబ్ నదిలోకి జారిపోయింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. అనంతరం దచ్చన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ప్రత్యేక బృందం, డైవర్లు, ఇతర సహాయక సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. పోలీసులు, స్థానికులు కలిసి నదిలో విస్తృతంగా గాలింపు చేపట్టారు. ఇప్పటివరకు ఐదు మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే బొలెరోలో ప్రమాద సమయంలో ఎంతమంది ప్రయాణిస్తున్నారనే విషయం ఇంకా స్పష్టంగా తెలియలేదు. వెలికితీసిన మృతదేహాలను కూడా అధికారికంగా గుర్తించాల్సి ఉంది. చెనాబ్ నదిలో ప్రవాహం ఉధృతంగా ఉండటంతో సహాయక, వెలికితీత చర్యలు క్లిష్టంగా మారాయి. మరికొందరు గల్లంతై ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదానికి అతివేగమే కారణమా, డ్రైవర్ నియంత్రణ కోల్పోవడానికి మరేదైనా కారణం ఉందా, వాహనంలో సాంకేతిక లోపం ఏర్పడిందా లేదా రహదారి పరిస్థితులు ప్రమాదానికి దారితీశాయా అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వే కీలక నిర్ణయం..

(మొదటి పేజీ తరువాయి)

నగరాలకు రైలు కనెక్టివిటీని మెరుగుపరిచే అవకాశం ఉంది.

ఇక ధన్‌బాద్–కోయంబత్తూర్ అమృత్ భారత్ సర్వీస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా దక్షిణ భారతానికి సాగుతుంది. సిర్పూర్ కాగజ్‌నగర్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్ వంటి ప్రాంతాలకు కనెక్టివిటీ కల్పించే మార్గంగా ఇది ఉంది. అందుబాటులో ఉన్న రూట్ వివరాల ప్రకారం ఈ సర్వీస్ ధన్‌బాద్ నుంచి కోయంబత్తూర్ వరకు సుమారు 2,797 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తుంది.

మిగిలిన సర్వీసులు ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల మధ్య ప్రయాణాన్ని సులభతరం చేయనున్నాయి. అయితే కొత్త రైళ్ల ప్రారంభ తేదీలు, టైమింగ్స్, స్టాపేజీల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు అధికారిక రైల్వే షెడ్యూల్ వెలువడిన తర్వాత వివరాలను నిర్ధారించుకోవాలని అధికారులు వెల్లడించారు.

# మైనర్‌పై పూజారి అత్యాచారయత్నం...

(మొదటి పేజీ తరువాయి)

షాకింగ్ ఘటన జరిగింది. ఆలయంలో సాయన్న అనే వృద్ధుడు అర్చకుడిగా పనిచేస్తున్నాడు. అయితే ఓ మైనర్ బాలికతో గర్భగుడిలో అర్చకుడు అనుచితంగా ప్రవర్తించసాగాడు. బాలికకు మాయమాటలు చెప్పి గుడిలోకి తీసుకుపోయి అఘాయిత్యానికి యత్నించాడు. ఈ దృశ్యాల్ని స్థానికులు గుర్తించారు. అదే సమయంలో ఆలయం బయటి నుంచి తాళం వేసి ఉండటంతో వారికి అనుమానం మరింత బలపడింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు.. గ్రామ పెద్దలు కలిసి ఆలయ తలుపులు తెరిచి చూశారు. ఆ సమయంలో బాలికతో పూజారి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ కనిపించాడు. ఆగ్రహానికి గురైన స్థానికులు అతడ్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. బాలిక మైనర్ కావడంతో ఆమె వివరాలను గోప్యంగా ఉంచినట్లు పోలీసులు తెలిపారు.

# అస్తవ్యస్తంగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి

- పెద్దాస్పత్రిలో పేదలకు వైద్యం కరువు
- ఎక్స్‌రే మిషన్‌తో పాటు టెక్నీషియన్‌ను నియమించాలి
- పూర్తిస్థాయి ల్యాబ్ సేవలు అందుబాటులోకి తేవాలి
- ఐసీయూ, 24 గంటల వైద్య సేవలు కల్పించాలి
- ఆపరేషన్ థియేటర్‌ను పూర్తిస్థాయిలో ప్రారంభించాలి
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి డిమాండ్



**నర్సంపేట, ఆగస్టు 15 (పీపుల్స్‌డైరీ) :** నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు కీలకమైన ప్రభుత్వ ఆసుపత్రులు తీవ్ర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే చికిత్స కంటే ముందే సమస్యలు ఎదురవుతున్నాయని విమర్శించారు. ఎన్‌హెచ్‌ఎం ద్వారా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.66.36 కోట్లతో నిర్మించిన కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రాకపోవడం దురదృష్టకరమన్నారు. ఆసుపత్రిలో ఎక్స్‌రే మిషన్‌తో పాటు టెక్నీషియన్, పూర్తిస్థాయి ల్యాబ్, ఐసీయూ, 24 గంటల వైద్య సేవలు, అవసరమైన నర్సింగ్, టెక్నికల్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్‌ను వెంటనే అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రికి వెళ్లే రహదారిని కూడా మెరుగుపరచాలని కోరారు. పాత ప్రభుత్వ ఆసుపత్రిని ఎంసీహెచ్‌గా మార్చిన తర్వాత పరిస్థితులు మరింత దారుణంగా మారాయని అన్నారు. నర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది కొరతతో రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్న గాయం, ఫ్రాక్చర్‌కు కూడా ఎక్స్‌రే కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి రావడం వల్ల పేదలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. రక్త పరీక్షల్లో జాప్యం, కొన్ని పరీక్షలు అందుబాటులో లేకపోవడం కూడా సమస్యగా మారిందని పేర్కొన్నారు. సుమారు ఏడు నెలల క్రితం నర్సంపేటకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఆసుపత్రికి రూ.140 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారని, అయితే ఇప్పటివరకు ఆ హామీకి సంబంధించిన పనులు కనిపించడం లేదని రాణా ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం ప్రకటించిన నిధులు ఎక్కడున్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే కొత్త, పాత ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్య సేవలు, సిబ్బందిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇది రాజకీయ పోరాటం కాదని, నర్సంపేట ప్రజల ఆరోగ్యం, ప్రాణాల కోసం చేస్తున్న పోరాటమని స్పష్టం చేశారు.

# 4వ బెటాలియన్‌లో ఘనంగా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు





**పీపుల్స్‌డైరీ–వరంగల్ :** 4వ బెటాలియన్‌లో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 4వ బెటాలియన్ కమాండెంట్ డి. శివ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి కమాండెంట్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవ, సేవ పథకాలను పొందిన సిబ్బందికి అందజేశారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ డి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్య్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. దేశ స్వాతంత్య్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెంట్ జె.రాజేందర్, ఆర్ఐలు విజయ్, కార్తీక్, రవి, పురుషోత్తం రెడ్డి, సర్వర్, రాజ్ కుమార్, కృష్ణ, రాంచందర్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది మినిస్ట్రీయల్, యూనిట్ మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

**జాతీయజెండా ఆవిష్కరించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు**

**పీపుల్స్‌డైరీ–హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులకు త్వరలోనే ఇంటి స్థలాలు అందించేందుకు తగిన ప్రణాళిక రూపు దిద్దుకుందని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్య క్షుడు వేముల నాగరాజు ప్రకటించారు. 10 రోజుల్లో ఇందుకు సంబంధించిన విధివిధా నాలను టీయూడబ్ల్యుజే–ఐజేయూ నేతలు ప్రక టిస్తారని చెప్పారు. నిబంధనలు నచ్చిన వారు మాత్రమే అప్లై చేసుకోవాలని, వాటిని హౌజింగ్ కమిటీ స్క్రీనింగ్ చేస్తుందని, ఆ తర్వాత మా త్రమే సభ్యులుగా చేర్చుకోవటం జరుగుతుందని తేల్చిచెప్పారు. ప్రెస్‌క్లబ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతోనే జరుగుతున్నాయని, సభ్యుల ఇన్సూరెన్స్‌ల కోసం కమిటీ ఏకగ్రీవ నిర్ణ యంతో క్లబ్ నిధులు వెచ్చించామని తెలిపారు. కొందరు తమపై బురదజల్లటమే పనిగా పెట్టుకుని తప్పుడు మాటలు మాట్లాడుతు న్నారని, కేసులు పెడుతున్నారని , వారి నీచరా జకీయాలకు భయపడేది లేదన్నారు. కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షుడు కొడిపెల్లి దుర్గాప్రసాదరావు, యంసాని శ్రీని వాస్, జాయింట్ సెక్రెటరీ పొడిచెట్టి విష్ణువర్థన్, వలిశెట్టి సుధాకర్, ఈసీ సభ్యులు ఎండీ నయీంపాషా, సంజీవయ్య, బలవారి విజయ్, టీయూడబ్ల్యుజే–ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, కార్యదర్శి ఉటకూరి సాయిరాం, రాష్ట్ర నాయకులు గాడి పెల్లి మధు, పీవీ మదన్ మోహన్, కంకణాల సంతోష్, పిన్నా శివకుమార్, టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, జర్నలిస్టులు విజయభాస్కర్, అంతడుపుల శ్రీనివాస్, అడుప సాంబశివరావు, జన్ను స్వామి, బూరం ప్రశాంత్, వేణు, శోభన్ బాబు, ధనుంజయ, నాగరాజు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు



# 42వ డివిజన్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**వరంగల్ ఆగస్టు 15 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ నగరంలో గల 42 వ డివిజన్ రంగసాయిపేట మహంకాళి ఆలయ సమీపంలోని గ్రంథాలయం ముందు ఏర్పాటుచేసిన కాకతీయ సేవా సమితి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంతి ఉద్యోగి బజ్జూరి మధుసూదన్ విచ్చేసి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములు, జక్కం దామోదర్, జక్కం సుదర్శన్, ఎలుగు రవికుమార్ మిమిక్రీ నంది పురస్కార్ అవార్డు గ్రహీత రాగి దామోదర్, బూర సంతోష్, గంద్రాతి కుమార్ జీకే, కేదాశి రాజేష్ సుంకర సుజాత దేవి, సుంకర సుధాకర్, కోక సత్యం, పుప్పాల సుధాకర్, మండల మురళి, పాకాల మనోహర్, ఏలుగు చందర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, రిటైర్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు. కురుమవాడ లోని కురుమ సంఘ భవనంలో సంఘం అధ్యక్షుడు మండల హరీష్ జెండా ఎగురవేశారు.

# పట్టించిన పట్టుచీర... 3 ఏళ్ల నాటి చోరీ కేసులో ట్విస్ట్..

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** హైదరాబాద్‌లో 3 ఏళ్ల క్రితం జరిగిన ఓ ఇంటి దొంగతనం కేసు అనూహ్యంగా ఓ పట్టుచీర కారణంగా ఛేదించడం తీవ్ర ఆసక్తికరంగా మారింది. పట్టుచీరను దొంగిలించిన ఓ మహిళ.. దాన్ని ఫంక్షన్‌కు కట్టుకుని రావడంతో దాన్ని చూసిన బాధిత మహిళ గుర్తించింది. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే దొంగతనానికి పాల్పడిన దంపతులను అరెస్ట్ చేశారు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండ్లగూడ జాగీర్ వినాయక్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. వినాయక్‌నగర్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి యాదయ్య 2023 సెప్టెంబర్ 16వ తేదీన తన పిల్లలకు అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేర్పించారు. 3 రోజుల తర్వాత అంటే సెప్టెంబర్ 19వ తేదీన ఇంటికి తిరిగి వచ్చారు. అయితే అప్పటికే ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. అల్మారాలో ఉంచిన రూ.2.50 లక్షల నగదుతోపాటు.. 9 తులాల బంగారు ఆభరణాలు, పట్టుచీరలు సహా పలు విలువైన వస్తువులు దొంగతనం జరిగినట్లు తేల్చారు. దీంతో ఆయన రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో కేసు నమోదు చేసి రాజేంద్ర నగర్ పోలీసులు.. ఈ చోరీ కేసుపై దర్యాప్తు చేసినప్పటికీ నిందితుల ఆచూకీ లభించలేదు. దీంతో కేసు దర్యాప్తు ముందుకు సాగలేదు. అయితే యాదయ్య కుటుంబానికి చెందిన పట్టుచీర గురించి వారి బంధువులు, పరిచయస్తులకు ముందే తెలియడంతో.. అదే చీర చివరకు కేసులో కీలక ఆధారంగా మారింది. ఇటీవల జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లిన యాదయ్య, ఆయన భార్య.. అక్కడే స్వప్న అనే మహిళ ధరించిన పట్టుచీరను గుర్తించారు. అది తమ ఇంట్లో చోరీకి గురైన చీరేనని అనుమానంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు.. స్వప్నతో పాటు ఆమె భర్త బుగ్గ రాములును అదుపులోకి తీసుకుని విచారించగా చోరీకి సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. దీంతో నిందితుల నుంచి 8.7 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. మూడేళ్లుగా మిస్టరీగా ఉన్న ఈ చోరీ కేసులో చివరకు ఒక పట్టుచీర నిందితులను పట్టించడం ఆసక్తికరంగా మారింది.

# బాలికలకు స్కాలర్‌షిప్‌లు అందజేత

**పీపుల్స్‌డైరీ–హనుమకొండ :** 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హన్మకొండలో కెనరా బ్యాంకు బాలసముద్రం బ్రాంచ్ వారు అంబేద్కర్ కెనరా విద్యా జ్యోతీ స్కీం కింద మెరుగైన ఫలితాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ బాలికలకు 6 గురికి 5,000/– చొప్పున స్కాలర్షిప్ అందించడం జరిగింది. ఈ వేడుకల్లో కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు తమతమ నైపుణ్యాన్ని ఉపయోగించి ఉన్నత స్థాయికి ఎదగాలని , దేశా నికి స్వాతంత్రం రావడానికి స్వాతంత్ర సమరాయోధులు ఎంతో మంది తమ జీవితన్ని త్యాగం చేసారని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు సరోజిని విద్యార్థులకు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు వాసుదేవ్ సీనియర్ మేనేజర్, కెనరా హెచ్ఎస్బీసీ లైఫ్ ఇన్సూరెన్స్ రీజనల్ బిజినెస్ హెడ్ వర్ధినేని ప్రవీణ్‌తో పాటు ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ఉప్పలయ్య, సీనియర్ అధ్యాపకులు తేజవత్ తావు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలికలకు హెడ్ మాస్టర్ చేతుల మీదుగా స్కాలర్షిప్లు అందజేయడం జరిగింది.



పీపుల్స్ డైరీ
వరంగల్
ఆదివారం, 16 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 156


# ఉసిరికాయలపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సింగరేణి (కారేపల్లి) ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ):** ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు 10 ఎకరాల భూమిని డాక్టర్ పర్స పట్టాభి రామారావు--విజయలక్ష్మి దంపతులు విరాళంగా ప్రకటించచిన సందర్భంగ. భూదానం చేసిన డాక్టర్ పర్స పట్టాభి రామారావు కి గ్రామస్తులు ప్రత్యేకంగా శిలాఫలకం బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. పట్టాభి రామారావు కుటుంబం సింగరేణి మండలంలోని అనేక గ్రామపంచా యతీల అభివృద్ధికి, దేవాలయాల నిర్మాణానికి భూములు దానం చేస్తూ సామాజిక సేవలో ముందుంటోందని కొనియాడారు. పేద, నిరుపేదలకు అండగా నిలుస్తూ, గజం భూమి కూడా లేని వారికి సైతం ఇంటి స్థలాలు అందించడంలో ఈ కుటుంబం కీలక పాత్ర పోషించిందన్నారు. తండ్రి, తాతల కాలం నుంచి తమకున్న భూములను నిరుపేదలు, గ్రామాల అభివృద్ధి కోసం దానం చేస్తూ వస్తున్న కుటుంబంగా పట్టాభి రామారావు కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అలాగే సింగరేణి సంస్థలో నిరుపేదలకు ఉద్యోగ అవకా శాలు లభించేలా తన వంతు సహకారం అందిస్తూ అనేక కుటుం బాలకు అండగా నిలిచారని గ్రామస్తులు తెలిపారు. ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కోట మైసమ్మ తల్లి దేవాలయానికి ధర్మకర్తగా, చైర్మన్‌గా కొనసాగుతూ దేవాలయ అభివృద్ధికి కూడా విశేష సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనం కోసం 10 ఎకరాల విలువైన భూమిని విరాళంగా ప్రకటించడం పట్ల గ్రామ ప్రజలు డాక్టర్ పర్స పట్టాభి రామారావు--విజయలక్ష్మి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన చేసిన ధర్మాలు, సేవలను గ్రామ ప్రజలు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని, భవిష్యత్ తరాలకు ఆయన సేవలు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డాక్టర్ పర్స పట్టాభి రామారావు గారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# గాదెపాడు గ్రామపంచాయతీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సింగరేణి, (కారేపల్లి) ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ):** గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, బలిదానాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. ప్రతి పౌరుడు దేశ అభ్యున్నతికి, గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు సమష్టిగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉపేందర్, విద్యా కమిటీ చైర్మన్ పండగ సైలజ, వీవోఏలు సంపత్ కుమార్, గిరిబాబు, వార్డు సభ్యులు కల్తీ నాగేశ్వరరావు, భూక్య వీరమ్మ, భూక్య ధనలక్ష్మి, మానకొండ జానకమ్మ, పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్, గ్రామ పెద్దలు, ప్రజలు, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు, ఎంపీ యూపీఎస్ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అలాగే గౌరవ సర్పంచ్ అధ్యక్షతన చర్లపల్లి రైతు వేదికలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏఈఓ బానోత్ మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీ యూపీఎస్ పాఠశాలలో పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజావాణి..జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి ఆగస్ట్ 15 పీపుల్స్ డైరీ :** ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహించాలి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహణపై శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపే ఉద్దేశంతో ప్రతి సోమవారం మండల కేంద్రాల్లోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, అభ్యర్థనలను ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు నేరుగా సమర్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి సహాయతను అందించాలని, ప్రతి దరఖాస్తు ప్రజావాణి పోర్టల్ లో నమోదుల్లో చేయాలని స్పష్టం చేశారు. ప్రజలు మండల స్థాయిలోనే తమ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.



# గుండ్లపోచంపల్లి డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మేడ్చల్ ఆగస్టు 15(పీపుల్స్ డైరీ):-** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి 299వ డివిజన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పలు కాలనీలు, పాఠశాలల్లో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహేష్ నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో పాల్గొని స్థానిక ప్రజలకు అందించిన వైద్య సేవలను అభినందించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కావేరి శ్రీధర్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశభక్తి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని, పేదలు, నిరుపేదలకు అండగా నిలుస్తూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మేడ్చల్ డిపో సిబ్బంది నిజాయితీకి ఘన సత్కారం

## రూ.2 లక్షల నగదు, ల్యాప్‌టాప్‌ను ప్రయాణికుడికి తిరిగి అప్పగించిన కండక్టర్ గోవింద్




**మేడ్చల్ ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ డిపో సిబ్బంది నిజాయితీకి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అరుదైన గౌరవం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మేడ్చల్ డిపో కండక్టర్ శ్రీ సీహెచ్. గోవింద్‌కు ప్రశంస పత్రం అందజేశారు. కొద్ది రోజుల క్రితం మేడ్చల్ డిపో బస్సులో ప్రయాణించిన ప్రశాంత్ అనే ప్రయాణికుడు అనుకోకుండా రూ. 2 లక్షల నగదు, ల్యాప్‌టాప్‌ను బస్సులోనే మరిచిపోయారు. వాటిని గుర్తించిన కండక్టర్ గోవింద్ ఎలాంటి స్వార్థానికి తావివ్వకుండా డిపో అధికారులకు అప్పగించారు. అనంతరం ప్రయాణికుడిని డిపోకు పిలిపించి, అతని నగదు మరియు ల్యాప్‌టాప్‌ను సురక్షితంగా తిరిగి అందజేశారు. కండక్టర్ గోవింద్ చూపిన నిజాయితీని గుర్తించిన అధికారులు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా మేడ్చల్ డిపో మేనేజర్ శ్రీమతి పరిమళ, అసిస్టెంట్ మేనేజర్ శ్రీ రామారావు కండక్టర్ గోవింద్‌ను అభినందించి, ఆయన నిజాయితీని ప్రశంసించారు. ప్రజల ఆస్తిని కాపాడుతూ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన గోవింద్‌కు లభించిన ఈ గౌరవం మేడ్చల్ డిపో సిబ్బందికి గర్వకారణంగా నిలిచింది. నిజాయితీకి లభించిన గౌరవం

# మేడ్చల్ మున్సిపాలిటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మేడ్చల్ ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, డీ.వీ. మోహన్ రావు, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ కోశాధికారి లవంగ శ్రీకాంత్, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు రాగం అర్జున్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, జకట ప్రేమ దాసు, కోశాధికారి తాళ్లపల్లి ఉపేందర్ గుప్త, ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర రెడ్డి, దోసడీ రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు భట్టు నాగేశ్వర్ రావు, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, జకట బాబు రాజు, బొజ్జ వంశీ రెడ్డి, ధాత్రిక నిఖిల్ వంజరి, సదామణి నరేందర్, మామిళ్ల నర్సింగ్, మహిళా నాయకులు తోట అనిత, శోభా రాణి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# జాతీయ జెండాను ఎగురవేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్ట్ 15 ఈకార్యక్రమం లో హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, సిపిఐ మండల నాయకులు పిట్టల మెగిలయ్య, పొదిల కనకస్వామి, కాల్వల ఎల్లయ్య, జంగ విజయ, ఎఐవైఎఫ్ మండల అద్యక్షులు కార్యదర్శి దొంతరబొయిన జాగిరి సాయి నవీన్, సిపిఐ పట్టణ నాయకులు మహ్మద్ అంకుశవలి,గుంటిపెల్లి అజయ్, పెద్ది నిర్మల,తగరపు భాగ్య,దొంతరవేని రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

# హసన్పర్తి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## కానిస్టేబుల్ ధనుంజయ్‌కు ఘన నివాళి



**హసన్పర్తి, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** హసన్పర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్పర్తి ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. మహేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ సిబ్బంది, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను ఇన్‌స్పెక్టర్ మహేందర్ గుర్తుచేశారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిబద్ధతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హసన్పర్తి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ధనుంజయ్‌కు పోలీస్ సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన ధనుంజయ్ మృతి పోలీస్ శాఖకు తీరని లోటని ఇన్‌స్పెక్టర్ మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ధనుంజయ్ కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఇన్‌స్పెక్టర్ మహేందర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు దేవేందర్, రవి, సుజిత్, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్ పర్తి, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు క్యాంపు కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల సేవలు, త్యాగాలు దేశ ప్రజలు ఎప్పటికీ మరువలేరని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# అనారోగ్యంతో చేనేత కార్మికుడు మృతి

## ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు..



**రేగొండ ఆగస్టు 15 పీపుల్స్ డైరీ..** రేగొండ, గోరికొత్త పల్లి మండలం చిన్నకోడెపాక గ్రామంలో అనారోగ్యం కారణంగా చేనేత కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.. మండల చేనేత సహకార సంఘం చైర్మెన్ ఆడపు రామనాథం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వడ్డేపల్లి చిన్న సమ్మయ్య,అనే వ్యక్తి చేనేత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నాడు. కాగా కొంత కాలంగా అనారోగ్య బారిన పడి కులవృత్తి చేనేత పని మానేసి మంచిపట్టాడు అర్థిక పరిస్థితి బాగోలేక మెరుగైన వైద్య చికిత్స చేయించుకోక పోవడం వల్ల శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడు సమ్మయ్యకు భార్య ఐదుగురు కూతుళ్లు ,ఒక కుమారుడు ,ఉన్నారు .నిరుపేద సమ్మయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని చిన్న కొడపాక చేనేత సహకార సంఘం చైర్మెన్ ఆడేపు రామనాథం ,ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఆళ్ళపల్లి ఆగస్టు 15(పీపుల్స్ డైరీ) :** ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై సోమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సందర్భంగా స్థానిక ఎస్సై సోమేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ దేశ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు స్థానిక వ్యాపారస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# డబిల్ పూర్‌లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

**విద్యార్థులకు మాజీ సర్పంచ్ మల్లారెడ్డి ఆర్థిక ప్రోత్సాహం**




**మేడ్చల్ ఆగస్టు 15( పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్‌పూర్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ వీర్లపల్లి మల్లారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వీర్లపల్లి రాజా మల్లారెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని అన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో భారతీయులు వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని దేశానికి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున చెక్కులను అందజేశారు. అలాగే మొత్తం తరగతి ఒక్కో విద్యార్థికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని ఉన్నత విద్యకు అవసరమైన ఖర్చుల కోసం వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని మల్లారెడ్డి కోరారు. కార్యక్రమంలో తలారి అశోక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఆర్టీఐ ఆధ్వర్యంలో 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కరీంనగర్ జిల్లా కార్యనిర్వక అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్.**



**జమ్మికుంట ఆగస్టు 15 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షురాలు సుర స్రవంతి ఆదేశాల మేరకు జమ్మికుంట మండల అధ్యక్షుడు నేదురు కుమారస్వామి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కార్య నిర్వాక అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు అనంతరం దాట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలు ఎనలేనివని వారి పోరాటాల ఫలితంగా నే నేడు మనం స్వేచ్ఛ వాయువు పిలుస్తున్నామని కొనియాడారు వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోవింద సతీష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాట్ల దుర్గాప్రసాద్ . ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్. ఉపాధ్యక్షులు అంబులెన్స్ శేఖర్ హుజురాబాద్ నియోజకవర్గం జెయింట్ సెక్రటరీ శెట్టి హరీష్ సెక్రటరీ ముజుబ్ మమ్మద్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఎరుగొండ శ్రీనివాస్ ఆబదీ జమ్మికుంట అధ్యక్షుడు నేదురు రాజు ఆర్టీఐ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# మేడ్చల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఘనంగా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



**మేడ్చల్ ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ):-** గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సుదాన్ష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం మేడ్చల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అలాగే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు మేడ్చల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులతో కలిసి నడికొప్పు నాగరాజు వేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ జెండాకు వందనం చేసి దేశ స్వాతంత్య్ర పోరాటంలో త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. మేడ్చల్ డివిజన్ ప్రజలకు నడికొప్పు నాగరాజు చాపరాజు ముదిరాజ్ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజాప్రభుత్వం లక్ష్యం

**80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి**

- **తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెడతాం..**

**భూపాలపల్లి ఆగస్ట్ 14 పీపుల్స్ డైరీ..** 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా ప్రాంగణానికి చేరుకున్న విప్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ తదితరులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి స్వాతంత్య్రం సాధించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. వారి పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యతనిస్తూ, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ తెలంగాణను విశ్వవేదికపై సగర్వంగా నిలబెట్టేందుకు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు.

## భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 223 గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి 53,763 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులకు భూ పట్టాలు జారీ చేస్తున్నామని తెలిపారు. భూముల రీ-సర్వే కోసం 70 గ్రామాలను ఎంపిక చేయగా, 7 మండలాల్లోని 15 గ్రామాల్లో రీ-సర్వే పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం చేశామని, పేదరికమే ప్రామాణికంగా అర్హత నిర్ణయించి ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాకు 4,586 ఇళ్లు మంజూరు కాగా, 797 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మరో 3,789 ఇళ్లు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఇప్పటివరకు రూ.87.04 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 50 శాతం రాయితీతో 135 మంది రైతులకు రూ.77.56 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలు అందజేశామని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ పథకంలో భాగంగా జిల్లాలో 29,683 మంది రైతులకు రూ.299.34 కోట్ల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. రైతుబీమా పథకం కింద 72,058 మంది పట్టాదారు పాస్‌బుక్ కలిగిన రైతులను నమోదు చేసి, మరణించిన 271 మంది రైతుల కుటుంబాలకు రూ.13.55 కోట్లు అందజేసినట్లు తెలిపారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల చొప్పున జిల్లాలో 1,27,151 మంది రైతులకు రూ.144.93 కోట్ల పెట్టుబడి సాయం అందించినట్లు వివరించారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు మహాలక్ష్మి పథకం

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో జిల్లాలో ఇప్పటివరకు 2.19 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.118.04 కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. మహాలక్ష్మి గ్యాస్ పథకం కింద జిల్లాలో 68,373 మంది లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఇప్పటివరకు 2,36,243 సిలిండర్లు సరఫరా చేసి రూ.6.55 కోట్ల సబ్సిడీ



అందించినట్లు చెప్పారు.

## పేదల ఆహార భద్రతకు ప్రాధాన్యత

జిల్లాలో 277 చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 1,39,530 రేషన్ కార్డుల్లో 3,95,964 మంది సభ్యులు ఉన్నారని, వారికి ప్రతి నెలా 2,564 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో 17,301 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి 49,874 మంది కుటుంబ సభ్యులను నమోదు చేశామని, పాత రేషన్ కార్డుల్లో 31,591 మంది అదనపు సభ్యులను నమోదు చేసినట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు గిట్టుబాటు ధర

రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగిలో 21,806 మంది రైతుల నుంచి 12,58,190 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని, ఇప్పటివరకు రూ.298.21 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు.

## గృహజ్యోతి ద్వారా విద్యుత్ భారం తగ్గింపు

200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 58,298 మంది వినియోగదారులకు గృహజ్యోతి పథకం కింద ఇప్పటివరకు 15,41,288 జీరో బిల్లులు జారీ చేసి రూ.50.86 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇతర రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు.

## మహిళా సంఘాల బలోపేతం

సెర్ప్ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్యలో 87,848 మంది మహిళలు, 364 గ్రామ సంఘాల్లో 8,263 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. చేయూత సామాజిక భద్రతా పింఛన్ల కింద 54,482 మందికి ప్రతి నెలా రూ.13.05 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు.

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇందిర మహిళాశక్తి పథకం అమలు చేస్తున్నామని, స్త్రీనిధి ద్వారా ఇప్పటివరకు రూ.6 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 11 మండలాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు మంజూరు చేసి, ఒక్కో సంఘానికి నెలకు సుమారు రూ.69,498 ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.

## విద్యారంగంలో నాణ్యతకు ప్రాధాన్యత

తల్లిదండ్రులపై విద్యా ఖర్చు భారాన్ని తగ్గిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, యూనిఫామ్స్ అందించామని, 286 ప్రాథమిక, 44 ప్రాథమికోన్నత పాఠశాలల్లో లైబ్రరీలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించేందుకు 7 పీఎం శ్రీ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాలల్లో 13,745 మొక్కలు నాటినట్లు తెలిపారు.

## సంక్షేమ వసతిగృహాల్లో మెరుగైన వసతులు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 62 వసతిగృహాల్లో కామన్ డైట్ అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## మహిళలు, చిన్నారులు, దివ్యాంగుల సంక్షేమం

జిల్లాలో 644 అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. 3,558 మంది చిన్నారులకు యూనిఫామ్స్ అందించామని, 28 మంది దివ్యాంగులకు రూ.19.50 లక్షల విలువైన ఉపకరణాలు అందజేసినట్లు తెలిపారు.

దివ్యాంగుల కోసం రూ.23 లక్షలతో కమ్యూనిటీ భవనం, పిల్లల వసతి కోసం రూ.1.10 కోట్లతో చిల్డ్రన్స్ హోం నిర్మిస్తున్నామని వివరించారు.

## వైద్య రంగంలో విస్తృత సేవలు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య రంగానికి ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్ తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 8,679 మందికి రూ.40.75 కోట్ల విలువైన వైద్య సేవలు అందించామని, అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా 1,45,767 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సీటీ స్కాన్, వెంటిలేటర్లు ఏర్పాటు చేయడంతో ప్రజలు వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గిందని పేర్కొన్నారు.

## ప్రజా భాగస్వామ్యంతో అభివృద్ధి

ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమం విజయవంతం కాదని పేర్కొంటూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ద్వారా గ్రామాలు, మండలాలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

ప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, భవిష్యత్తులో కూడా ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ రైజింగ్--2047 ప్రభుత్వ విజన్


"మనసుంటే మార్గం ఉంటుంది" అనే నినాదాన్ని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తోందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రభుత్వానికి విల్ ఉంది.. విజన్ ఉంది.. తెలంగాణ రైజింగ్--2047 తమ లక్ష్యమని, ఈ విజన్‌ను సాకారం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల అండతో, మొక్కవోని గుండె ధైర్యంతో తెలంగాణను ప్రపంచ వేదికపై అగ్రగామిగా నిలబెట్టే వరకు విశ్రమించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, పార్లమెంట్ సభ్యులకు, శాసనమండలి సభ్యులకు, శాసనసభ్యులకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.తదుపరి పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు ప్రశంషా పత్రాలు అందచేశారు.అనంతరం వివిద శాఖల ద్వారా లబ్ధి దారులకు అసెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, డిఆర్డీఏ, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, వైద్య ఆరోగ్యశాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించారు. అనంతరం డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిటిలో ఘనంగా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



**మేడ్చల్ ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ):-** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని ఘన్‌పూర్‌లోని మెడిసిటి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ మాట్లాడుతూ.. భారతదేశంలోని అనైక్యతను బ్రిటిషర్లు తమకు అనుకూలంగా మలుచుకుని దేశంపై ఆధిపత్యం సాధించారని అన్నారు. ప్రజల్లో స్వాతంత్య్ర స్ఫూర్తి పెరగడంతో ఐక్యంగా సాగిన పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్య్రం లభించిందని తెలిపారు. స్వాతంత్య్రం విలువను ప్రతి ఒక్కరూ గుర్తించి బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని, స్వార్థాన్ని పక్కనపెట్టి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మెడిసిటీతో పాటు నర్సింగ్, మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ, ఫిజియోథెరపీ కళాశాలల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. దేవేంద్ర సింగ్ నేగి, వైస్ ప్రిన్సిపాల్ డా. శైలేంద్ర, మెడిసిటి హాస్పిటల్స్ సీఈవో శ్రీఐనిష్ మర్చంట్, డైరెక్టర్ అకడమిక్స్ డా. మల్లికార్జున రెడ్డి, మెడికల్ డైరెక్టర్ డా. గీతతో పాటు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త స్మార్ట్ రేషన్ కార్డులో ప్రధాని ఫోటో పెట్టాలి : జాకట ప్రేమ్ దాస్



దేశంలోని ప్రతి పేద కుటుంబానికి ఆకలి బాధ లేకుండా ఉచిత బియ్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి వ్యక్తికి 5 కిలోల ఉచిత బియ్యాన్ని అందిస్తోందని బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం మరో కిలో బియ్యం కలిపి మెత్తం 6 కిలోల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయాలని నిర్ణయించడం స్వాగతించదగ్గ విషయమన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగంగా లబ్ధిదారులకు అందించే రేషన్ కార్డుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో లేకుండా ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కొత్తగా పంపిణీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై కేంద్ర ప్రభుత్వ పథకం, ఉచిత బియ్యం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోను తప్పనిసరిగా ముద్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ప్రధాని మోదీ ఫోటో లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని, దీనిపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని జాకట ప్రేమ్ దాస్ హెచ్చరించారు

# దేశభక్తితో పరిమళించిన సెయింట్ ఆన్స్ హైస్కూల్

- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థుల అద్భుత ప్రదర్శనలు

**మేడ్చల్, ఆగస్టు 15(పీపుల్స్ డైరీ):-** దేశభక్తి, జాతీయ భావం ఉట్టిపడేలా మేడ్చల్ పరిధిలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న అధ్యక్షతన జరిగిన వేడుకల్లో అడ్వకేట్ జంగా శ్రీకాంత్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ పతాకం ఆవిష్కరణ అనంతరం విద్యార్థుల జాతీయ గీతాలాపనతో పాఠశాల ఆవరణం దేశభక్తి భావంతో మార్మోగింది.



### ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు, నాటికలు, పిరమిడ్ ప్రదర్శనలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు పాల్గొని వారి త్యాగాలను, దేశానికి చేసిన సేవలను వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.

### బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న, ముఖ్యఅతిథి జంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందించుకుని భవిష్యత్తులో దేశాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించే పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. "భారత్ మాతా కీ జై", "జై హింద్" నినాదాలతో పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది.

# హుస్నాబాద్ మున్సిపాలిటీకి మరో ప్రతిష్టాత్మక అవార్డ్

**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 15 :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో డ్రై హెలీ (ఐతీఎ ఎవశ్రీఱ)" శకటానికి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, డ్రై వేస్ట్ సేకరణను ప్రోత్సహించడం, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యంగా చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బి సి సంక్షేమ శాఖ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ రవి కుమార్, జవాన్ శ్రీకాంత్,సిబ్బంది కిరణ్, సురేష్,రాజు అందుకున్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ రూపొందించిన డ్రై హెలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒక సాధారణ తోపుడు బండిని హెలికాప్టర్ ఆకారంలో వినూత్నంగా రూపొం దించి, దాని ద్వారా డ్రై వేస్ట్ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సేకరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజల నుంచి సేకరించిన ప్లాస్టిక్ బాటిళ్లను సృజనా త్మకంగా వినియోగించడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. డ్రై హెలీ ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడంతో పాటు, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్ సభ్యులు,మున్సిపల్ అధికారులు, మరియు డ్రై హెలీ కార్యక్రమంలో భాగస్వాములైన సిబ్బందిని అభినందించారు. ఈ అవార్డు హుస్నాబాద్ మున్సిపాలిటీ చేపడుతున్న పర్యావరణహిత, వినూత్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.



# గౌరవెల్లి పై ఎన్జీటీ కేసు రద్దు చేయించడంలో ప్రభుత్వం విఫలం

- ప్రాజెక్టుపై ఉన్న కేసులను తొలగించి నీళ్లు నింపే బాధ్యత మంత్రి పొన్నందే.
- కరువు పరిస్థితుల దృష్ట్యా సాగు, తాగునీటి పై దృష్టి సారించాలి
- బొమ్మలు, పార్కులు ప్రజల కడుపులు నింప లేవు
- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 15 :** హుస్నాబాద్ మెట్ట ప్రాంతానికి జీవనాధారమైన గౌరవెల్లి రిజర్వాయర్ పై ఉన్న ఎన్జీటీ కేసును తొలగించి ప్రాజెక్టును పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు గడిచినా స్థానికంగా ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కనీసం ఎన్జీటీ కేసును రద్దు చేయించలేకపోయాడని విమర్శించారు. ముంచుకొస్తున్న కరువు పరిస్థితుల దృష్ట్యా వెంటనే ఎన్జీటీ కేసును ఎత్తివేయించి ప్రాజెక్టులో నీళ్లు నింపినట్లైతే బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు పెరిగి రైతులకు పంటలు పండుతాయి అన్నారు. ప్రాజెక్టులో నీళ్లు నింపే బాధ్యతను మంత్రి పొన్నం తీసుకోవాలని సూచించారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టును పూర్తిచేసి ట్రయల్ రన్ కూడా చేసి నీళ్లు నింపామని చెప్పారు. ఇప్పుడు ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రాజెక్టు పూర్తి కావడం తట్టుకోలేక కొందరిని ఉసిగొలిపి ఎన్జీటీలో కేసులు వేయించి ప్రాజెక్టును అడ్డుకున్నారని ఆరోపించారు. వాళ్ళు వేయించిన కేసులు ఇప్పుడు వారి మెడకే చుట్టుకున్నాయని ఎద్దేవా చేశారు. కేవలం పర్యావరణ అనుమతుల కేసులు కోర్టు కొట్టి వేయడంతోనే పటాకాలు కాల్చి సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాన అడ్డంకి అయిన ఎన్జీటీ కేసు అలాగే ఉందని ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు తెలియకపోవడం హాస్యాస్పదమన్నారు. ఇకముందు పర్యావరణం, ఎన్జీటీ అనుమతులపై కోర్టుకు రావద్దని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది అనేది గమనించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం లోను, ప్రధాన సమస్యల పరిష్కారం లోను ఇక్కడి నాయకులు దృష్టి సారించడం లేదని అన్నారు. రహదారుల్లో బొమ్మలు పెట్టి అక్కడక్కడ పార్కులు కట్టి కేవలం పై మెరుగులకు సంబంధించిన పనులు చేయడం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఇప్పటికైనా మేడ్ మానేరు తోటపల్లి ద్వారా చిగురుమామిడి, సైదాపూర్ మండలాలకు... దేవాదుల, కాకతీయ కాలువ ద్వారా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్వరలోనే గౌరవెల్లి రిజర్వాయర్ ను కూడా నింపి అక్కన్నపేట, కోహెడ, హుస్నాబాద్ మండలాలకు సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రిని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో ఎదురయ్యే తాగునీటి సమస్యల పై ప్రజలు చేసే ఆందోళనలు, ఉద్యమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖిల్లా లో ఘనంగా జెండా వదనం



**నిజామాబాద్, ఆగస్ట్ 15 (పీపుల్స్ డైరీ) :** 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 1059 లో ఏర్పడిన అల్లకొండ పూర్వ ఖిల్లా ప్రధాన ముఖ ద్వారం వద్ద అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మైనారిటీ, శాంబావి తదితర పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్ జెండా ఎగురవేశారు. అధ్యక్షులు భూసం సత్యనారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించగ జెండా ఆవిష్కరణ అనంతరం ఖిల్లా పరిరక్షణ సమితి కార్యానిర్వాహక అధ్యక్షులు బి ఆర్. నర్సింగ్ రావు మాట్లాడుతూ ." అల్లకుండ పురీ రమ్యా నగై: నవబి రావృతా ! తత్రేషా తు మహాయొద అల్లయ్య కొండయ్య ప్రతిష్టితా!! " తొమ్మిది కొండల చేత చుట్టబడి అల్లయ్య కొండయ్య లచే నిర్మితమైన బాల్కొండ ఖిల్లా పూర్వం రెండవ రాజధానిగా పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని ఇంతటి చరిత్ర గల ఊరిలో పుట్టిన మనుషులు ఊరి చరిత్ర మరిచి పోతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. " చరిత్ర తెలిసిన వాడు చరిత్ర కారడే అనీ, చరిత్ర తెలియని వాడు చరిత్ర హీనుడుతో సమానం అని అయన పేర్కొన్నారు."నాది నాది యనుచు స్వార్ధబుద్ది కలిగి,కోట్లు కూడబెట్ట కోర్కెలణచి,కాసుయైనరాదు కాటికిన్ నీతోడు నిశ్చయంబు గాను నిముషదేవి " పుట్టడం గొప్ప కాదు - పది మందితో గొప్ప వాడు అని పంచుకోవడం గొప్ప అనీ,దేశ స్వాతంత్రశీ తర్వాత ఖిల్లా అభివృద్ధికి నోచు కోలేదని, ఖిల్లాలో పురాతన కట్టడాలు శితిలమౌతున్నా యని అయన ఆవేదన వ్యక్తం చేసారు. ఖిల్లా అభివృద్ధికి గ్రామ పంచాయతీ ద్వారా పలు తెర్మాణాలు చేసి పురావస్తు శాఖ దృష్టికి తీసుక వెళ్లాలని కోరగా సమావేశానికి హాజరైనా బాల్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్ మాట్లాడుతూ పూర్వ అల్లకొండ ఖిల్లా అభివృద్ధికి పాటు పడతానని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పూరా వస్తు శాఖ అంగీకరిస్తే ఖిల్లా లో తారు రోడ్డు వేస్తామని అలాగే అల్లకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారుల్ని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి. రాజేందర్, గ్రామ పాలక సభ్యులు హాజరు కాగా కార్యమంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి సంయుక్త కార్యదర్శులు డా,, పవన్ కుమార్, సత్వావె సంతోష్ కుమార్,నవీన్,బాల్కొండ బి. జె. పీ అధ్యక్షులు అంబటి నవీన్, సాయికిరణ్ సిరియాల జగన్ తోట నాగేష్ నగేష్ అంబటి కిషన్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులుగా జి. రాజిరెడ్డి, ఏ. భాస్కర్



**జమ్మికుంట, ఆగస్టు 15:పీపుల్స్ డైరీ :** జమ్మికుంట మున్సిపాలిటీలో ఉత్తమ ఉద్యోగులుగా మేనేజర్ జి. రాజిరెడ్డి మరియు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏ. భాస్కర్ ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వీరు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ ఇంటి పన్ను వసూళ్లలో 100 శాతం వసూళ్లు సాధించి, వరుసగా రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విజయానికి మేనేజర్ జి. రాజిరెడ్డి మరియు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏ. భాస్కర్ విశేష కృషి చేశారు. వారి సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందజేయడం పట్ల మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మరియు చైర్‌పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అధికారులు మరియు ఇతరులు జి. రాజిరెడ్డి, ఏ. భాస్కర్‌లను అభినందించారు.

## స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట అగస్ట్ 15 పీపుల్స్ డైరీ :** స్వాతంత్ర దినోత్సవం ఆగస్ట్ 15 పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించి అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి స్థానిక గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూల మాల చౌరస్తాలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి మరియు 12వ వార్డులో సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి మేనేజర్ జి రాజిరెడ్డి, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ గౌరవ కౌన్సిలర్స్, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్,తీఅభాస్కర్,వార్డు ఆఫీసర్స్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పురుషుల పొదుపు సంఘాల ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా , ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా వంగర పురుషుల పొదుపు సంఘం-1 ప్రాంగణంలో సంఘ అధ్యక్షులు గజ్జెల తిరుపతి,శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘం-2 ఆవరణలో అధ్యక్షులు నల్లగోని రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాలకవర్గ సభ్యులకు,సంఘ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెండు సంఘాల అధ్యక్షులు గజ్జెల తిరుపతి,నల్లగోని రమేష్ మాట్లాడుతూ... బ్రిటీష్ పాలకుల బానిసత్వం నుంచి భారతావనికి విముక్తి కలిగించేందుకు,స్వేచ్ఛాయుత వాతావరణంలో మనమందరం జీవించేందుకు వేలాది మంది అమరవీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు ఈ స్వేచ్ఛ సిద్ధించిందని,వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములై, ఐక్యతతో నవభారత నిర్మాణానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం-1: ఉపాధ్యక్షులు మ్యాదరి సదానందం,పాలకవర్గ సభ్యులు శ్రీపతి రమేష్,నల్లగోని రాములు, మధు, అంజి,ఇల్లందుల సంజీవ్,కడారి రాజు, రాంరెడ్డి,ఘనకులు రామారావు రాజు పాల్గొన్నారు. శ్రీ రాజరాజేశ్వర పురుషుల పొదుపు సంఘం-2: ఉపాధ్యక్షులు గౌరవేని రవి,పాలకవర్గ సభ్యులు పొన్నాల రాజు,పెగడపెల్లి రమేష్, మహమ్మద్ సమ్మద్ అల్తాఫ్,మోటం శ్రీనివాస్,రామారావు తిరుపతి,మర్రి చంద్రమౌళి,చెప్యాల లక్ష్మారెడ్డి,కాల్వ రవి,ఘనకులు కడారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# తాడికల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శంకరపట్నం ఆగస్టు:15 పీపుల్స్ డైరీ:** మండలం లోని తాడికల్ గ్రామం లో 80 స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి గీతా పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రెసిడెంట్ మొలుగురి తిరుపతి గౌడ్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జనగాం రమేష్ గౌడ్ మరియు మెంబర్స్ మరియు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### బిజెపి మండల అధ్యక్షులు శ్రీ రామోజు శ్రీనివాస్



**భీమదేవరపల్లి ఆగస్టు 15 ( పీపుల్స్ డైరీ):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమదేవరపల్లి మండల బీజేపీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ,వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య,జిల్లా నాయకులు గండు సారయ్య,గుండెల్లి సదానందం,దొంగల వేణు, ములుగు సంపత్, అంబీర్ కవిత, పోడేటి బిక్షపతి, చిదురాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి దొంగల రాణా ప్రతాప్, ఉపాధ్యక్షులు మ్యాకల రాజు, బొజ్జపురి పృథ్వీరాజ్ , కోశాధికారి లక్కిరెడ్డి మల్లారెడ్డి, యువ మోర్చా నాయకులు అయితే సాయి తేజ, మాడుగుల అజిత్, చొప్పరి నవీన్, రచ్చ జ్ఞానేశ్వర్, వంశీ, అరుణ్,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదు: తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ):-** తనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు చేస్తున్న భూకబ్జా ఆరోపణలను మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. శనివారం శామీర్‌పేటలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, ఆధా రాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలను నిరూపించేందుకు ఆధారాలను ప్రజల ముందుంచాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును ప్రస్తావించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

### 2005 తర్వాత ఆస్తుల వివరాలు చూపిస్తా

2005 తర్వాత తాను, తన కుటుంబ సభ్యులు కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలన్నింటినీ బహిరంగంగా చూపించేందుకు సిద్ధంగా ఉన్నానని వజ్రేష్ యాదవ్ తెలిపారు. వాటిలో ఎక్కడైనా అక్రమంగా కబ్జా చేసిన భూమి ఉన్నట్లు నిరూపిస్తే, బాండ్ పేపర్‌పై రాసిచ్చి ఆ భూమిని పేదలకు ఇచ్చేస్తానని ప్రకటించారు. అదే ధైర్యం మాజీ మంత్రి మల్లారెడ్డికి ఉందా అని ప్రశ్నించిన ఆయన, తనపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలతో ప్రజల ముందుకు రావాలని డిమాండ్ చేశారు.ప్రజల భూములు, హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలుస్తుందని వజ్రేష్ యాదవ్ స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తిప్పికొడతామని ఆయన అన్నారు.

# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి..



**భూపాలపల్లి ఆగస్ట్ 15 పీపుల్స్ డైరీ..**ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో నూతన డిజిటలైజ్డ్ ప్లాస్టిక్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటికి పైగా డిజిటలైజ్డ్, భద్రతా ప్రమాణాలతో కూడిన ప్లాస్టిక్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పన, పంపిణీకి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని ప్రభుత్వ విప్ తెలిపారు. దీని ద్వారా మహిళలు, విద్యార్థినులు విద్య, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాల కోసం స్వేచ్ఛగా ప్రయాణిస్తూ ఆర్థికంగా, సామాజికంగా సాధికారత సాధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు సన్న బియ్యంతో పాటు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు 11 వేల మంది ఉపాధ్యాయుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. నవంబర్ నుండి రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు 5 లక్షల ప్రమాద బీమా అమలు చేయనున్నట్లు వివరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, డూప్లికేట్ చేయడానికి వీలు లేని విధంగా 9 రకాల అత్యాధునిక భద్రతా ఫీచర్లతో నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా, రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ పొందేందుకు పోర్టబిలిటీ సౌకర్యంతో పాటు కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ, స్కాలర్‌షిప్‌లు తదితర ప్రభుత్వ సేవలు, పథకాలలో గుర్తింపు కార్డుగా ఉపయోగపడే విధంగా రూపొందించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల సమస్యను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 14,955 మంది, మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 7,197 మంది మొత్తంగా 22,152 మంది కుటుంబ సభ్యుల పేర్లను పాత రేషన్ కార్డుల్లో చేర్చినట్లు వెల్లడించారు.

### 49,874 మంది లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు

కొత్తగా ఏర్పడిన కుటుంబాలకు సంబంధించి భూపాలపల్లి నియోజకవర్గంలో 11,836 మంది, మంథని నియోజకవర్గ పరిధిలో 5,485 మంది, హన్మకొండ జిల్లా పరిధిలోని శాయంపేట మండలంలో 17,301 మంది కలిపి మొత్తం 49,874 మంది లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున, కార్డులోని సభ్యుల సంఖ్యను బట్టి గరిష్టంగా 36 కిలోల వరకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వంపై ఏటా భారీ ఆర్థిక భారం పడుతున్నప్పటికీ పేదల సంక్షేమానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సన్న రకం వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతు బీమా కింద అర్హులైన రైతు కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం, మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలకు సామాజిక భద్రత పింఛన్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు.

### జిల్లాలో సమర్థవంతంగా సంక్షేమ పథకాల అమలు

జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పోలీస్ బోర్డ్ సభ్యులు రామనరసింహా రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పి.వి.స్వగ్రామం వంగరలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ గజ్జెల సృజన రమేష్



**భీమదేవరపల్లి ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ ) :** భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు, 'భారతరత్న' దివంగత మాజీ ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు స్వగ్రామం వంగర లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా, దేశభక్తి ఉప్పొంగే వాతావరణంలో జరిగాయి.హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, వంగర గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్ శ్రీమతి గజ్జెల సృజన రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామ-స్తులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సృజన రమేష్ మాట్లాడుతూ.... అమరుల త్యాగాలు చిరస్మరణీయమని, దేశ స్వాతంత్ర్యం,స్వేచ్ఛాయుత భారత దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, వారి ఆశయాలను కొనసాగించడమే,మనం ఇచ్చే నిజమైన నివాళి అని సర్పంచ్ పేర్కొన్నారు. దేశ గతిని మార్చిన మహోన్నత నాయకుడు పి.వి. నరసింహారావు గారి స్వగ్రామానికి సర్పంచ్‌గా సేవ చేసే అవకాశం దక్కడమే ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని, ఇందుకోసం గ్రామస్తులందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలందరి సహాయ, సహకారాలు, ఐక్యతతో వంగర గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంత గ్రామంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ వేడుకల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాలు,కుల సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రముఖులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గజ్జెల సురేష్



**భీమదేవరపల్లి, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ):**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని అంబేద్కర్ సంఘం కార్యాలయ ఆవరణలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా,ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గజ్జెల సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలు అమరం,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహాత్మా గాంధీ,అల్లూరి సీతారామరాజు,భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి పోరాట యోధుల త్యాగాలు మ-రువలేనివి.వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుండెల్లో నిలుపుకోవాలి.స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశాన్ని ప్రజాస్వామ్య పథంలో నడిపించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించారు.కుల,మత, లింగ భేదం లేకుండా పౌరులందరికీ ప్రాథమిక హక్కులు,సమానత్వం, స్వేచ్ఛ,న్యాయం కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు.తెలంగాణ ఏర్పాటుకు ఆద్యుడు...డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు.అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడి నడుస్తున్నాయని, ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లే నేడు శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు, లౌకికవాదం,దేశ సమగ్రత సురక్షితంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరూ పొందుతూ, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో గ్రామ అంబేద్కర్ సంఘం బాధ్యులు,కమిటీ సభ్యులు, స్థానిక యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంపేటలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శంకరపట్నం ఆగస్టు :15 పీపుల్స్ డైరీ :** మండలోని కరీంపేట గ్రామంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు రాసమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు. బిజెపి సీనియర్ నాయకులు ఆడెపు శ్రీధర్, కేతిరి మధుసూదన్ రెడ్డి లు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి నాయకులు ఆడెపు శ్రీనివాస్, కారంకంటి కుమారస్వామి, జన్నారం శ్రావణ్, రొడ్డ స్వామి, గుర్రం శ్రీకాంత్, శివలతో పాటు గ్రామస్తులు మేరుగు శ్రీనివాస్, వనపర్తి ప్రసాద్, సంబు తిరుపతి, చింతం నవీన్, సంబు శ్రీనివాస్, బొజ్జ రాజయ్య, వనపర్తి కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# శంకరపట్నంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శంకరపట్నం ఆగస్టు :15 పీపుల్స్ డైరీ :** శంకరపట్నం మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేఖ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనిత, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. మండలంలోని గ్రామాల్లో గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# హిమ్మత్ నగర్ ఎంపీ యుపిఎస్ పాఠశాలకు ప్రభాత బేరి బ్యాండ్ అందజేత హిమ్మత్ నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం



**వీణవంక 16( పీపుల్స్ డైరీ) :** హిమ్మత్ నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్ వార్డు సభ్యులు చిలువేరు స్వప్న రమేష్, కర్ణ కంటి నవ్య భాస్కర్ రెడ్డి,దాసరి రమేష్, బొంతల రవీందర్, వెంకన్న,గుంపుల రమా గట్టయ్య రావుసాల వినోద,హిమ్మత్ నగర్ ఎంపీ యుపిఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభాతభేరి నిర్వహించుటకు రెండు బ్యాండ్లు తాళాలు కంజర అందించారు. పాఠశాల చైర్మన్ లడే రజిత రాజు స్వీట్ లకు 500 రూపాయలు ఇచ్చారు. పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి 9000 రూపాయలు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గోనె సత్యం కు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు గోనె సత్యం మాట్లాడుతూ పాఠశాలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామస్తులందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం నందు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళా సంఘం నాయకులు గ్రామ ప్రజలు తల్లిదండ్రులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ వీరభద్ర స్వామి నక్షత్ర దీక్ష చేపట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, కొత్తకొండ గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శ్రీ వీరభద్ర స్వామి మాల నక్షత్ర దీక్షలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ఆలయ ముఖ్య అర్చకులు శ్రీ మొగిలిపాలెం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొని శ్రీ వీరభద్ర స్వామి మాలను ధరించారు. మంత్రితో పాటు పలువురు భక్తులు కూడా భక్తిశ్రద్ధలతో మాల ధారణ చేశారు.మాల ధరించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు.అనంతరం నక్షత్ర దీక్షా స్వాముల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నక్షత్ర దీక్షల కాలంలో స్వాములకు మధ్యాహ్నం భిక్ష, సాయంకాలం అల్పాహారం నిమిత్తం జరిగే ఈ మహా అన్నదాన కార్యక్రమ బాధ్యతలను మంత్రివర్యులు సొంతంగా చేపడుతుండటం విశేషం. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు, ప్రముఖులు,గ్రామ పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు,భక్తులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్త దానం చేసిన వావినీల సత్యనారాయణ

### ఓడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకల సందర్భంగా ..



**వీణవంక ఆగస్టు 16( పీపుల్స్ డైరీ) :** ఒడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో వీణవంక మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వావినిల సత్యనారాయణ కిష్టంపేట గ్రామ సర్పంచ్ అప్పల తిరుమల శంకర్ వీణవంక గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మల్లారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కట్టయ్యలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ ఏఎంసి జమ్మికుంట డైరెక్టర్ మాదాసు సునీల్ వీణవంక మాజీ సర్పంచ్ చినాలా ఐలయ్య యాదవ్ సేవాదళ్ అధ్యక్షుడు ఆవాల రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి!

## బల్దియా ప్రధాన కార్యాలయంలో జెండాను ఎగురవేసిన స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్





**మట్టెవాడ, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ):** అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని బల్దియా ప్రత్యేక అధికారి/ హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రత్యేక అధికారి హోదాలో ముఖ్య అతిథిగా హాజరై కమిషనర్ టి.వెంకన్నతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి, వందనం సమర్పించి జాతీయ గీతం, జాతీయ గేయంతో పాటు రాష్ట్ర అవతరణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేకాధికారి/కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన దేశభక్తి, సేవా స్ఫూర్తిని మన జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. 'అనంతరం ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులు సిబ్బందికి ప్రత్యేకాధికారి, కమిషనర్‌లు సంయుక్తంగా ప్రశంసా పత్రాలను అందచేశారు. హన్మకొండ జిల్లా తరపున జీడబ్ల్యూఎంసి పరిధికి సంబంధించి అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, డిప్యూటీ ఇంజనీర్ రోజా రాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్.రాజులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు స్వీకరించారు. వరంగల్ జిల్లా తరపున జీడబ్ల్యూఎంసికి చెందిన శానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీనివాస్ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అకౌంట్స్ అధికారి శివలింగం, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిహెచ్ఓ లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, సెక్రెటరీ అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

**మట్టెవాడ, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం మీసాల ప్రకాష్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల వలన స్వాతంత్రం వచ్చింది. ఆ మహానుభావుల త్యాగాలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలని విద్యార్థులను, పాఠకులను ఉద్దేశించి మాట్లాడారు. శాంతియుతంగా భారత స్వాతంత్ర పోరాటం స్వర్గీయ మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో జరిగిందని ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు చేసి భారత స్వాతంత్రం తెచ్చిన ఘనత వారికి దక్కుతుందని వారి యొక్క ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ కార్యదర్శి పి.బుగ్గారెడ్డి, లైబ్రేరియన్ ఎం. చిన్నబాబు, సిబ్బంది అరుణ, రజిత, లలిత, లక్ష్మి, మట్టెవాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ యాకూబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, సిలువేరు సాంబయ్య, సకినాల రజనీకాంత్, బూర సురేష్, గూడ శారద, కొండమీది సదానందం, ఠాగూర్ బజరంగ్ సింగ్, గూడ నవీన్, బల్ల సదానందం, దౌడు నాగరాజ్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవిందరావుపేటలో స్వాతంత్ర వేడుకలు



**గోవిందరావుపేట, ఆగస్టు15( పీపుల్స్ డైరీ) :** స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని గోవిందరావుపేట మండలంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు జరిగాయి, మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నెల్లుట్ల సృజన్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జి కృష్ణ ప్రసాద్ జెండా ఆవిష్కరించారు, పసర పోలీస్ స్టేషన్లో ఎస్సై తాజొద్దీన్, ప్రభుత్వ కార్యాలయాల్లో పలువురు ప్రభుత్వ అధికారులు, సిపిఎం కార్యాలయంలో కోలేపాక పోశాలు మువ్వన్నెలజెండాను ఆవిష్కరించారు, మండలంలో ప్రైవేటు ప్రభుత్వ కార్యాలయాల్లో, మరి ఆటో యూనియన్లు వర్తక సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం పలువురు మువ్వన్నెల జండా ఆవిష్కరించారు,

# గణపురంలో స్వాతంత్ర్య స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాలు ఆవిష్కరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు

**గణపురం,ఆగస్టు15 (పీపుల్స్ డైరీ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజేశ్వర్ రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ కర్ణాకర్ రావు, సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ వెంకటరమణ, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ అఫ్రోజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ అనూష,చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ఆవరణలో సీఈ శ్రీప్రకాష్, రవాణా శాఖ కార్యాలయంలో ఎంవీఐ బరగడి శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచ్‌లు, ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ లు,కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీల మండల అధ్యక్షులు తాళ్ళపెల్లి భాస్కర్ రావు,మోతె కర్ణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం ఆవరణలో అధ్యక్షుడు దుంప నర్సయ్య,కేటీపీపీ ఏఐటీయూసి నాయకులు,అంబేద్కర్ యువజన సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ లు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శిలు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కేటీపీపీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గణపురం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు (కేటీపీపీ) ప్రాంగణంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ శ్రీప్రకాష్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భద్రతా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీప్రకాష్ మాట్లాడు తూ... దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. రాష్ట్రానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడంలో కేటీపీపీ ఉద్యోగులు, ఇంజినీర్లు, కార్మికులు చేస్తున్న కృషిని అభినందించారు. ఎన్నో సవాళ్లు ఎదురైనప్పటికీ విద్యుత్ ఉత్పత్తిలో రికార్డు స్థాయి ప్రగతి సాధిస్తూ సంస్థను ముందంజలో నిలపడంలో ప్రతి ఒక్కరి పాత్ర అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లోనూ సమష్టిగా పనిచేస్తూ విద్యుత్ ఉత్పత్తిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. వేడుకల్లో కేటీపీపీలోని సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఇతర ఇంజనీర్లు పరిపాలనా అధికారులు, కార్మికులు, కాంట్రాక్ట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిట్యాల, ఆగస్టు15 (పీపుల్స్ డైరీ) :** మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపం చాయతీలు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు ప్రైవేట్ పాఠశాలలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్ తౌటం లక్ష్మి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వసంతరావు ఎంపీడీవో కార్యాలయంలో స్పెషలాఫీసర్ వాలియనాయక్ పోలీస్ స్టేషన్లో సీఐ దగ్గు మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ బిఆర్ఎస్ బీజేపీ పార్టీల కార్యాలయాల్లో మండల అధ్యక్షులు దబ్బేట అనిల్ అల్లం రవీందర్ బుర్ర వెంకటేష్ గౌడ్ చిట్యాల ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు కాట్రేవుల ఐలన్న ప్రజా సంఘాలు యువజన సంఘాల అధ్యక్షులు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేసి సంతోషంగా వేడుకలు చేసుకున్నారు.



# మహానీయుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా భారతం



**ఆత్మకూర్, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించా రు. మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయో ధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాల ను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా భారతమన్నారు. సమర యోధుల ఆశయాలను నేటి తరానికి అందించి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ సరిహద్దుల్లో ఎండ, వాన, మంచును లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సైనికుల సేవలను ప్రతి భారతీయు డు గౌరవించాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం దేశానికి స్వేచ్ఛను అందిస్తే.. సైనికుల త్యాగం ఆ స్వేచ్ఛకు రక్షణగా నిలుస్తోందని శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గట్టు వేణు, మాజీ జెడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి, రవ్వ శివప్రసాద్, కోశాధికారి జక్కుల మహేందర్, వంగాల బుచ్చిరెడ్డి, గంటా రాహుల్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామునూరి శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, జిట్ట మధు, కుక్కల సదానందం, మంద రమేష్, బయ్య సతీష్, గండి రాజు, బాషబోయిన రాజేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మట్టెవాడ, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా సమానత్వాలను గౌరవిస్తూ, మహనీయుల త్యాగాలను స్మరిస్తూ దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో 168వ బూత్ పరిధిలో జాతీయ జెండాను గంట రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని 2047 నాటికి అగ్రగామిగా నిలిపేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'వికసిత్ భారత్' సంకల్పంతో అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. దేశ ప్రగతి, పేదల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. దేశమే ప్రథమం కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రయోజనాలే పరమావధిగా ప్రతి ఒక్కరూ భావించడమే నిజమైన జాతీయత అని గంట రవికుమార్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం, దేశభక్తి నిండాలని.. దేశ రక్షణ, అభ్యున్నతిలో భాగస్వాములు కావడమే అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని రవికుమార్ అన్నారు. మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాము. ప్రపంచ రాజ్యాంగాల్లో మనది అతిపెద్ద రాజ్యాంగం.అలాగే అత్యుత్తమమైనది. రాజ్యాంగ పీఠికలోని ప్రతి పదాన్ని అర్థం చేసుకోవడం ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని గంట సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో బీజేపీ స్వాతంత్ర్య వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనం స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ప్రజా సేవను బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. దేశం కోసం... ధర్మం కోసం... ప్రజల కోసం... సేవే మన సంకల్పం" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, 28వ వార్డ్ కౌన్సిలర్ జూలూరు రోజా రాణి, పార్లమెంట్ కో కన్వీనర్ రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు ,బాల్నే జగన్ ,కూనమల్ల పృథ్వీరాజ్ ,జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ రమేష్ , నర్సంపేట నాయకులు ఎస్టి మోర్చా భానోత్ రాజేందర్,




ఈఎక్స్ ఎంపీటీసీ రాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం ఉపాధ్యక్షులు విగ్నేష్ గౌడ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఠాకూర్ విజయ్ సింగ్, సూత్రపు సరిత, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు ,కాసుల నాగేంద్రబాబు, బిజెపి పట్టణ నాయకులు ముత్యాల శ్రీనివాస్, చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్ ,తౌటం నిశాంత్, నర్సంపేట బీజేపీ రూరల్ నాయకులు తాళ్లపల్లి రాము, బోయిని సుధాకర్, జరప్పుల వీరన్న, పొదిల్ల కుమారస్వామి హర్షవర్ధన్,మూడు సుక్య, నరసయ్య, బీజేవైఎం నాయకులు చిలువేరు అన్వేష్,తప్పెట్ల సతీష్, గోస్కుల సందీప్, సంగేపు తేజ, కొంద్ర తరుణ్ సాయి, కళ్యాణ్ , భానాత్ హర్శవర్ధన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.

## ఎందరో త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

### బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ



**శాయంపేట, ఆగస్టు 15,(పీపుల్స్ డైరీ) :** శాయంపేట మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ శాయంపేట మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించు కోవాలని అన్నారు. స్వాతంత్ర్యం అనేది ఎందరో వీరుల పోరాటం, త్యాగాల ఫలితమని, వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రజలంత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై శక్తివంతమైన దేశంగా ఎదుగుతోందని, దేశ అభివృద్ధి, సమగ్ర ప్రగతి కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి బూతం తిరుపతి, ఓబీసీమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, వనం దేవరాజ్, గడ్డం రమేష్, మోత్కూరి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, కార్యదర్శి మేకల సుమన్, శ్రీకాంత్, మేకల సాయి స్థానిక ప్రజలు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు.

# 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలి

**ఖమ్మం జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు రూ.57.05 కోట్ల సబ్సిడీతో 18,69,122 గ్యాస్ సిలిండర్లు**


**మొదటి విడత 16,243 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు చేయగా, 10,396 ఇళ్లు పూర్తి-- రూ.454.97 కోట్ల సాయం**

**5 నియోజకవర్గాల్లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలు**

**విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణ**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**





**ఖమ్మం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే మహత్తరలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు, పంట రుణమాఫీ క్రింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు, రైతు బీమా ద్వారా 803 మంది రైతు కుటుంబాలకు రూ.40.15 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. అదేవిధంగా 44,568 మంది రైతుల నుంచి రూ.681.49 కోట్ల విలువైన 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని చెప్పారు. యాసంగి 2025--26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా చెల్లించామని తెలిపారు. జిల్లాలోని 129 రైతు వేదికలు, 62 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయం, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులపై రైతులకు నిరంతర శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.

## విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం

సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 66 వేల 882 మంది విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండగా, పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో 5వ స్థానంలో ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో మొత్తం 5 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. వైరా నియోజక వర్గంలోని ఏన్కూర్, సత్తుపల్లి నియోజక వర్గంలోని తల్లాడ, పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం, మధిర నియోజక వర్గంలోని సిరిపురంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. మధిరలో నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ అనుమతులు లభించాయని, ప్రస్తుత సంవత్సరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఫ్రీడమ్ ఫైటర్స్ వేపల వెంకట సుబ్బారావు, గాదె సుగుణ రావు, పుచ్చకాయల రామయ్య, ఎస్.కె. జాన్ మహ్మద్, పంతంగి రాజేశ్వరి, మేడిపల్లి భవానీదేవి, ఆళ్ళ సీతారామయ్య, కె.స్వరాజ్యం, మందపల్లి శశిరేఖమ్మలను ఉప ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అభినవ రుద్ర స్కూల్, కెపిఎం స్కూల్, ఏజిహెచ్ఎస్, గొల్లగూడెం, హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆసక్తిగా తిలకించి వారి ప్రతిభను అభినందించారు.

## ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా శకటాలను ఏర్పాటు చేశాయి. హౌసింగ్ శాఖ, పౌర సరఫరాల శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, డిఆర్డిఏ., రవాణా శాఖ, అటవీ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలను పరిశీలించి సంబంధిత అధికారులను అభినందించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, పోలీసు, స్వా తంత్ర్య సమర యోధులు, వారి కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, పాల్గొన్నారు.





# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరకగూడెం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని వివిధ కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని కరకగూడెం మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు, పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వట్టం కాంతయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యాలయ సిబ్బంది దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వట్టం వారి గుంపు గ్రామపంచాయతీలో సర్పంచ్ వట్టం సందీప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలో ఉప సర్పంచ్ సిద్ధి లావణ్య, వార్డ్ మెంబెర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నవోదయ స్కూల్‌లో ...

విద్యార్థులు త్రివర్ణ పతాకాలు, ప్లకార్డులతో క్రమశిక్షణతో కవాతు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం త్రివర్ణ పతాకాలు, రంగురంగుల తోరణాలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా తహసీల్దార్ వట్టం కాంతయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యత, దేశభక్తిని చాటుతూ మండలమంతా వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఏన్కూరు, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** మండల వ్యాప్తంగా శనివారం 80వ. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాలలో, గ్రామపంచాయతీ కార్యాలయాలలో, జాతీయ జెండాలను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్. సంధ్య, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ సిహెచ్. శేషగిరిరావు, మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి (ఎండిఓ) పి.భాగ్యశ్రీ, సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, పీహెచ్‌సిలో డాక్టర్ బాలకృష్ణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో నరసింహారావు, మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి వాసవి, ఏఎంసి లో చైర్మన్ లచ్చి రామ్ నాయక్ జాతీయ జెండాలను ఎగరవేశారు. పంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు జండా ఎగరవేశారు. ఉషోదయ హైస్కూల్,సాయి విద్యానికేతన్,న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సెక్రటరీలు పాల్గొన్నారు.





# అమరవీరుల త్యాగాల ఫలమే స్వాతంత్ర్యం

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** ఇల్లందు పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ నివాళులర్పించారు. 2026లో నిర్వహిస్తున్నది 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక కాగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తయ్యాయి.

## అమరవీరుల త్యాగాల ఫలమే స్వాతంత్ర్యం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, సువర్ణ భారత నిర్మాణానికి పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఇల్లందు మార్కెట్ యార్డు, జగదాంబ సెంటర్ ఆటోస్టాండ్, టౌన్ కాంగ్రెస్ కార్యాలయంతో పాటు 7, 12, 16, 20 వార్డుల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు.





## ఐఏఎస్‌గా ఎంపికైన లక్ష్మీరచనకు సన్మానం

15వ వార్డు పరిధిలోని మార్గదర్శిని పాఠశాలలో మాజీ పురపాలక చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణానికి చెందిన బానోత్ లక్ష్మీరచన ఐఏఎస్‌గా ఎంపికైనందుకు ఆమెను, కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు లక్ష్మీరచనను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాంమహేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ల సూర్యం, కౌన్సిలర్లు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

ఇల్లందులో బీఆర్ఎస్ ఫౌండర్ మెంబర్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో జగదాంబ సెంటర్‌లోని తెలంగాణ తల్లి వద్ద, ఆర్అండ్ఆర్ కాలనీలోని 13వ వార్డులో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక రాష్ట్ర హోదా లభించాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో వేడుకలు

ఇల్లందులో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలోనూ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏలూరి భవన్‌లో సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఐటీయూ భవనం వద్ద బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి కటకం రాజయ్య జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఏ. నబీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో దేశభక్తులు, జాతీయవాదులు, కమ్యూనిస్టులు, వివిధ వర్గాలకు చెందిన అనేకమంది ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, మాదారపు వెంకటేశ్వర్లు, కొడెం బోస్, సర్వన్‌కుమార్, పాసి అబ్బాస్, మహమూద్, రామ్‌లక్ష్మణ్, వీరభద్రం, మమత, సలీమా, వీరయ్య, మీనాక్షి, స్వరూప, నస్రీన్, భద్రు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య వేడుకలు

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్**

**ఖమ్మం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** ఎందరో అమరవీరుల త్యాగాలు, పోరాటాలు, నిరంతర ఉద్యమాల ఫలితంగా దేశానికి లభించిన స్వాతంత్ర్య స్ఫూర్తిని భవితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం అనేది కేవలం పాలకుల మార్పు కాదని, ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, గౌరవంతో జీవించే హక్కును అందించిన మహత్తర ప్రజాస్వామ్య విలువ అని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, రాజ్యాంగ విలువలు, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథాన్ని పెంపొందించేలా పాత్రికేయ రంగం మరింత నిర్మాణాత్మక పాత్ర పోషించాలని అన్నారు. జెండా రెపరెపల మధ్య దేశభక్తి నినాదాలతో ప్రెస్ క్లబ్ ప్రాంగణం మార్మోగగా, స్వాతంత్ర్య స్ఫూర్తిని కాపాడుతూ జర్నలిస్టులు ప్రజాస్వామ్య పరిరక్షణకు అంకితమమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టిబిజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీఎస్ చక్రవర్తి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మారెడ్డి నాగేందర్ రెడ్డి, నలుబోలా మధుశ్రీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి మేకపోతుల ఉప్పలయ్య, నగర కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు వీసారపు అంజయ్య, అర్షద్, యూసుఫ్, కొమిరె నాగేశ్వరరావు, శరత్, పవన్ కుమార్, షకీల్, వీరారెడ్డి, కిరణ్, గోపి, తిరుపతిరావు, భవాని, బ్రహ్మం, నాగార్జున తదితర జర్నలిస్టులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్



**హనుమకొండ, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** 80వ స్వాతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని హనుమకొండలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు సేవా పురస్కారాలు అందజేశారు. కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ జిల్లా స్థాయి ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా గౌరవ కలెక్టర్ చాహత్ బాజుపైచే ఎంపికయ్యారు. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రవి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారిగా వివిధ ఎన్జీవోలతో వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ రజినీలత, ప్రొఫెసర్ రాజశేఖర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రవికుమార్ , ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శ్రీనాథ్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ శివ నాగ శ్రీను , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

# కుట్టు మిషన్ల పంపిణీలో మేర మహిళలకు తొలి ప్రాధాన్యత

**మట్టెవాడ, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేర కుల ప్రజల అభివృద్ధిని గుర్తించి మేర కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్‌లను నియమించడం పట్ల మేర కులస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మేర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకటరాజం తెలిపారు. వరంగల్ ఎల్లమ్మ బజార్‌లో వరంగల్ మేర సంఘం, శ్రీరామ మేర భజన మందిరం ట్రస్ట్, వరంగల్ మేర మహిళ సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాల అభివృద్ధి, మహిళలకు ఉపాధి, స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వివిధ బీసీ కులాలకు చెందిన మహిళలకు 100 శాతం ఉచితంగా ఆటోమేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. మేర కులస్తుల ప్రధాన వృత్తి కుట్టుపని కావడంతో, ఉచిత కుట్టు మిషన్ల పంపిణీలో మేర కులానికి చెందిన మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల్లో పేర్కొనడం పట్ల తెలంగాణలోని మేర కుల ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నిర్ణయానికి కృషి చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన ప్రజా ప్రతినిధులకు, బీసీ ఎమ్మెల్యేలకు మేర సమాజం తరపున సంగ వెంకటరాజం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేర సంఘం నాయకులు రామగిరి రాజు, గూడూరు సతీష్ కుమార్, గట్ల రవీందర్, సంగ సంజీవ్, మాడిశెట్టి నరహరి, గూడూరు సుమన్, రాయబారపు సంతోష్, శ్యాం, కల్యాణ చక్రవర్తి, ప్రభాకర్, రామగిరి జ్యోతి, సంఘ జీవన జ్యోతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న మేర కులస్తులు**



## 520 మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం



**శాయంపేట,ఆగస్ట్ 15,(పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్షల్లో 520 మార్కులు సాధించిన కుసుమ నాగ గణేష్ ను గ్రామపంచాయతీ పాలకవర్గం సత్కరించింది. శనివారం గ్రామంలో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ మాధవి జెండా ఆవిష్కరణ అనంతరం 2025–2026 పదవ తరగతిలో 520 మార్కులు సాధించిన విద్యార్థి కుసుమ నాగ గణేష్ కు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య, ఉప సర్పంచ్ తుడుం రాజులు రూ.1000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ కుసుమ నాగ గణేష్ సాధించిన ప్రతిభ గ్రామానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ మాధవి ,ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రైమరీ స్కూల్ చైర్మన్ వైద్యుల కవిత ఉపాధ్యాయులు, వార్డు మెంబర్లు, నాలిక వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల, గజ్జి రాజు, అంకేశ్వరపు సాయి లక్ష్మి, కోడిమాల మహేందర్, గజ్జి రమేష్, గడ్డమీది హారతి, ఐరబోయిన స్వప్న, చిట్టిరెడ్డి పద్మ ,కందకట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి, స్వయం సహాయక సంఘం అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు తుడుం వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల భద్రయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మొట్లపల్లి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం.. మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన హెచ్‌ఎం సరిత

**మొగుళ్లపల్లి, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని మొట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్న సరిత ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. జెండా ఆవిష్కరణ సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల జయజయధ్వానాలు, పూలవర్షం నడుమ త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లు క్రమశిక్షణతో కవాతు నిర్వహిస్తూ జాతీయ జెండాకు గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) సమర్పించారు. అనంతరం హెచ్‌ఎం సరిత మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన ఎందరో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తిని అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం టి.మహేష్, యు.సురేందర్, పి.శ్రీధర్, సునీతాదేవి, ఎం.రమేష్, పిపి ఇన్‌స్ట్రక్టర్ ఎం.రవళి, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల దేశభక్తి గీతాలాపనలు, ప్రసంగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు, గ్రామస్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.





## ఉత్తమ ఎంఈవోగా వెంకటేశ్వర్లు



**దుగ్గొండి, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** దుగ్గొండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచి, మూతపడే దశలో ఉన్న పాఠశాలలను పునర్వైభవానికి తీసుకొచ్చిన దుగ్గొండి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఎస్ వెంకటేశ్వర్లు విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ సత్య శారద జిల్లా విద్యాధికారి బి రంగయ్య నాయుడు చేతుల మీదుగా ఆయన ఈ 'ఉత్తమ ఎంఈఓ' అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు జిల్లా యంత్రాంగానికి, తనతో పాటు కృషి చేసిన మండల ఉపాధ్యాయ బృందానికి, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత నాణ్యతా ప్రమాణాలతో ముందుకు తీసుకెళ్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి



**పరకాల, ఆగస్టు 15(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాలలో నిర్వహించనున్న సభను భారీ జనసమూహంతో విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. పరకాలలో సీఎం సభా స్థలిని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, ఎస్సీసీఎల్ జిల్లా చైర్మన్ ఆరూరీ సాంబయ్య, పరకాల ఎస్సీసీఎల్ నాయకులు చంద్రమౌళి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రిటైర్డ్ హెడ్మాస్టర్ కొమ్ముల బాబు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పరకాల నియోజక వర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యా వైద్యం రోడ్లు ఇండ్లు, అన్ని రకాల అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని, భవిష్యత్తులో పరకాల అభివృద్ధికి సీఎం పర్యటన మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, యువతులు, మహిళలు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## ముత్యాలమ్మ గుడిలో అన్యమత ఆచారాలకు తావులేదు

**పోలీసుల కఠిన హెచ్చరిక**

**కేసముద్రం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** ఆదివారం జరగబోయే కేసముద్రం ముత్యాలమ్మ గుడి బోనాల పండుగలో ఎలాంటి అన్యమత ఆచారాలు (హలాల్) జరగకుండా అడ్డుకట్ట వేసేందుకు "కేసరి ముద్ర హిందూ పరిరక్షణ సమితి కేసముద్రం హిందువుల సంఘం ప్రతినిధులు నేడు కేసముద్రం ఎస్సై ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెలిశాల సవీన్, శ్రీనివాస్ రావు గుంజ, ఓర్సు చరణ్, బొద్దుల సతీష్, బొద్దుల సురేందర్, కంచు సురేందర్, గొట్టం లక్ష్మణ్, పింగిలి రాజేంద్రప్రసాద్, వరంగంటి విద్యాసాగర్, రాపాక కుమారస్వామి, రుద్ర శ్రీకాంత్, బొద్దుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. గత ఏడాది గుడి ఆవరణలో జరిగిన పరిణామాలను ఎస్సై దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన తక్షణమే స్పందించారు. పండుగ సమయంలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా హిందూ సంస్కృతికి, ఆచారాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే, వారిని ఉపేక్షించేది లేదని, వెంటనే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసం.. రేపు ముత్యాలమ్మ గుడి వద్ద ప్రత్యేకంగా 6 గురు కానిస్టేబుళ్లు మరియు ఒక మహిళా కానిస్టేబుల్‌తో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. పోలీసుల సహకారంతో మనమందరం ఎలాంటి ఆందోళన లేకుండా రేపటి బోనాల పండుగను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుందామని పిలుపునిచ్చారు.



## తాళ్లపెల్లి భాస్కర్ రావుకు ఘన సన్మానం



**గణపురం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన తాళ్లపెల్లి భాస్కర్ రావు ను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్యాల దేవేందర్ రావు, విడిదినేని అశోక్, నారగాని దేవేందర్ గౌడ్, బోనాల రాజమౌళి,వడ్లకొండ నారాయణ గౌడ్,దూలం కుమారస్వామి గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, గుర్రం తిరుపతి గౌడ్, గుజ్జ గంగాధర్ రావు, దూడపాక దుర్గయ్య, దూడపాక శ్రీనివాస్, బండి తిరుపతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆత్మీయ సమావేశంను జయప్రదం చేయాలి



**చెన్నూరు ఆగస్టు 15(పీపుల్స్ డైరీ) :** ఈనెల 30న నిర్వహించనున్న పెద్దపల్లి మరియు ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల 'ఉద్యమ సాధకుల ఆత్మీయ సమావేశాన్ని' అత్యంత వైభవంగా, విజయవంతం చేయాలని జనసేన యువజన విభాగం రాష్ట్ర నాయకుడు సిద్ధూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ సన్నాహకాలపై చర్చించేందుకు ఆయన ఆధ్వర్యంలో శనివారం చెన్నూర్‌లో అత్యవసర సమావేశం నిర్వహించగా, పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్‌లు శ్రీ నరేష్ రెడ్డి, శ్రీ మంథని సంపత్ ముఖ్య అతిథులుగా హాజరై, సభ నిర్వహణ మరియు కార్యకర్తల భాగస్వామ్యంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యమ సాధకుల పాత్ర కీలకమైనదని నేతలు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు పి.ఓ.సి. వడ్లకొండ జీవన్, ఆవుల సాగర్, మాయ రమేష్, పిట్టల సుధాకర్లతో పాటు చెన్నూర్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కొప్పర్తి శ్యామ్, నవీన్ గంధం, సాయి కిరణ్, పొన్నం సాయి, జనగామ ప్రశాంత్, జనగామ చంద్రశేఖర్, లక్ష్మణ్, మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌లో జెండా ఎగురవేసిన అధ్యక్షుడు ఐలన్న



**చిట్యాల, ఆగస్టు15 (పీపుల్స్ డైరీ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిట్యాల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాత్రేవుల ఐలన్న మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం అధ్యక్షుడు ఐలన్న మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలుగజేసిన ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని స్వాతంత్ర్య ప్రతిఫలాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయకులు కట్కూరి రమేష్ చింతల రమేష్ కొత్తపల్లి రాము పుల్ల రవితేజ వెల్దండి సత్యనారాయణ గుర్రపు రాజమౌళి బొల్లా రాజేందర్ కట్కూరి శ్రీనివాస్ రాజశేఖర్ సరిగొమ్ముల రాజేందర్ బుర్ర రమేష్ సంపత్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు

**గణపురం, 15 (పీపుల్స్ డైరీ) :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండలవ్యాప్తంగా గులాబీ శ్రేణులు, సిరికొండ యువసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. గణపురం మండల కేంద్రంతో పాటు చెల్పూర్ ప్రధాన కూడళ్లలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రజలకు, చిన్నారులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే నిరుపేద వీధి వ్యాపారులకు ఎండ, వానల నుంచి రక్షణగా పెద్ద సైజు గొడుగులను అందజేసి సేవాభావాన్ని చాటుకున్నారు. ప్రశాంత్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రత్నం రవి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, తంగెళ్లపెల్లి వెంకట్, మునుకుంట్ల వెంకట్, ఇమ్రాన్ పాషా, రమణాచారి, యాకూబ్ పాషా, యాకయ్య, సుదర్శన్, చెల్పూర్ నాయకులు కోల రవీందర్, రేపాక రాజేందర్, వీర్ల రాజు, అల్లూరి శ్రీనివాస్, గూడూరు శంకర్, ప్రమీల, గౌడ శ్రీను, బూరం అజయ్ తదితరులు పాల్గొన్నారు.



పీపుల్స్ డైరీ
వరంగల్
ఆదివారం, 16 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 156


# స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు భరోసా

**ప్రజా ప్రభుత్వంలో ప్రతి రూపాయి పేద కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకే**

**రేషన్ కార్డుతో ఆరోగ్యశ్రీ, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు**


**స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**ఖమ్మం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా లభిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. బ్రిటిష్ పాలనలో శతాబ్దాల పాటు బానిసలుగా జీవించిన భారతీయులు స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు చేశారని , 1885లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆవిర్భవించిన అనంతరం బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో పోరాట యోధులు ప్రాణత్యాగం చేశారని, మరెందరో దశాబ్దాల పాటు జైళ్లలో గడిపారని గుర్తు చేశారు. వారి త్యాగాలు,



పోరాటాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించిందని, ప్రజలు తమ ప్రభుత్వాలను తామే ఎన్నుకుంటూ స్వేచ్ఛగా జీవించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వం రాష్ట్రంలోని పౌరులకు రేషన్ కార్డుల ద్వారా కొత్తగా అదనంగా డిజిటల్ కార్డులను అందజేసి ఎటువంటి ఆహార కొరత లేకుండా ప్రజలకందరికీ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని, రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1,06,28,092 కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని, 3.42 కోట్లకు పైగా లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మార్కెట్లో కిలో సన్నబియ్యం ధర రూ.55 వరకు ఉన్నప్పటికీ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ పేదలకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నా రని, సన్నబియ్యం పంపిణీ చేయకుండా దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి కొత్త లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు అన్ని సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన ఆధారమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, కొత్త రేషన్ కార్డు పొందిన కుటుంబాలు కూడా ఆరోగ్యశ్రీ ప్రయోజనం పొందుతాయని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, ప్రభుత్వంలోని ప్రతి రూపాయిని పేద కుటుంబాల జీవన ప్రమా ణాలను మెరుగు పరిచేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.10,700 కోట్లు చెల్లించామని తెలిపారు. అనంతరం నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్‌రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులున్నారు.

## తహసీల్దార్ కాంతయ్యకు సేవా పురస్కారం



**కరకగూడెం, ఆగస్టు 15,(పీపుల్స్ డైరీ) :** ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా కరకగూడెం తహసీల్దార్ వట్టం కాంతయ్యకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారం లభించింది. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ చేతుల మీదుగా శాలువా, ప్రశంసాపత్రంతో సత్కరించారు. విధి నిర్వహణలో ఇంకా మెరుగ్గా పని చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహశీల్దారుగా శేషగిరిరావు

డిప్యూటీ సీఎం చేతులు మీదుగా అవార్డు



**ఏన్కూర్, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూర్ మండల ఉత్తమ తహశీల్దార్ గా సిహెచ్. శేషగిరిరావు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఖమ్మం లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా శేషగిరిరావు అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. రెవెన్యూ విభాగంలో గత కొన్ని సంవత్సరాల నుంచి తహశీల్దార్ పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించారు.అంకిత భావంతో విధి నిర్వహణ చేస్తున్న తహశీల్దార్ సిహెచ్.శేషగిరిరావు ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు.

## ప్రతిభా విద్యార్థులకు నగదు పురస్కారాలు



**ఏన్కూర్, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బురద రాఘవపురం ఉన్నత పాఠశాల నందు జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాగి సుజాత జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు,సర్పంచ్ సాగబోయిన రాణి ఉప సర్పంచ్ బరపటి వెంకటనారాయణ, ఏఏపిసి చైర్మన్ హేమలత, వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. 2025 26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో మార్కులు సాధించిన విద్యార్థులకు సర్పంచ్, ఉప సర్పంచ్ 8,000 రూపాయలు క్యాష్ అవార్డ్ ఇచ్చారు. పూర్వ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాలు వచ్చినటువంటి విద్యార్థులకు 5,000 అందజేశారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను అందించారు. బురదరాఘవాపురం నివాసి అమీర్ డాక్టర్ దూరం నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు తన వంతు బాధ్యతగా ఒకరికి సైకిల్ కొని ఇస్తానన్నారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి విద్యార్థుల రవాణా నిమిత్తం బైసైకిల్ కొనివ్వలసిందిగా విద్యార్థుల తరపున ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలను కోరారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## గుడ్ న్యూస్‌లో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

**ఏన్కూర్, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధిలోని టీ.ఎల్. పేట గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దేశభక్తుల వేషధారణలో చిన్నారులు అలరించారు. దేశభక్తి గేయాలు, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఓ చిన్నారి వీణ ద్వారా దేశభక్తి గేయాలను వినిపించి ఆకట్టుకున్నది. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను పలువురు వక్తలు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మెరిట కరస్పాండెంట్ స్వప్న, ఫాదర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బోనకల్‌లో పలు పనులకు డిప్యూటీ సీఎం శంఖుస్థాపన

**ఖమ్మం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** గ్రామీణ రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శనివారం పలు కీలక అభివృద్ధి పనులకు వేడుకగా శంఖుస్థాపనలు చేశారు. బోనకల్ మండలంలో రూ. 7.66 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ముఖ్యమైన అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామం నుండి దబ్బాకుపల్లి గ్రామం వరకు రూ. 4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ లింక్ రోడ్డు పనులకు, చొప్పకట్లపాలెం ఎస్సీ కాలనీలో రూ.1.06 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రహదారుల (ఇంటర్నల్ సీసీ రోడ్లు) నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి. అనంతరం రామాపురం గ్రామం నుండి పాతర్లపాడు వరకు రూ. 2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతామని ఈ సందర్భంగా భట్టి



విక్రమార్క పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతో గ్రామాలకు మెరుగైన రవాణా వసతులు అందుబాటులోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ యుగంధర్ రావు, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

## భట్టుపల్లి కొమురం భీమ్ సెంటర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరకగూడెం, ఆగస్టు 15, (పీపుల్స్ డైరీ) :** మండలంలోని భట్టుపల్లి గ్రామంలోని కొమురం భీమ్ సెంటర్ వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలేబోయిన వెంకటనారాయణ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనేది ఎందరో మహనీ యుల త్యాగాలు, పోరాటాల ఫలితమని అన్నారు. వారి త్యాగాలను నేటి తరానికి తెలియజే యడంతో పాటు, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రత్యేకంగా ఆదివాసీ ప్రాంతాల్లో రాజ్యాంగ హక్కులు, ఆదివాసీ చట్టాలు, 5వ షెడ్యూల్, పేసా చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలు మరియు అస్తిత్వ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో



పాటు సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వెంకటనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం "జై హింద్ జై ఆదివాసీ " నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ....

**ఖమ్మం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** 80వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో...

శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో 80వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు.



### సిఏఆర్ హెడ్ క్వార్టర్స్....

సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో...



**ఖమ్మం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆవిష్కరించగా.. టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రతిభా రెడ్డి, పట్టాభి, మియా భాయ్, ఇమామ్, గోనె భుజంగ రెడ్డి, ఎనిగళ్ళ నాగేశ్వరరావు, గడ్డం శ్రీకళా రెడ్డి, మాజీద్, గౌస్, ఉమర్, ఉమా గౌడ్, నరసింహారావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

**ఖమ్మం, ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** ప్రజాక్షేమమే పరమావధిగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు స్థాయి పాలన అందిస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

### సంక్షేమ శకంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే పేదల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక ఊరటనిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. తాజాగా శనివారం నుంచే లబ్ధిదారులకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టడం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు.



కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ, ఏదులాపురం మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి శివదేవి వెంకట్‌రెడ్డి, నాయకులు ప్రతిభా రెడ్డి, షాహెలా జావేద్, మద్ది మల్లా రెడ్డి, మంగీలాల్, అర్వపల్లి శివకుమార్, లింగాల రవికుమార్, శ్రీకళా రెడ్డి, తిరుపతమ్మ, రమాదేవి, పద్మజా రెడ్డి, పద్మ, దుంపల రవి, ప్రతాపనేని రఘు, బట్టపోతుల సతీష్, పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com